RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 10 ‖ సంచిక : 146 ‖ గుంటూరు ‖ మంగళవారం, నవంబర్ 05, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు

- మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా
- సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం
- నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడి
- ఉప ఎన్నికలపై ఈసీ కీలక నిర్ణయం



## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం



- బస్సు లోయలో పడడంతో 36 మంది దుర్మరణం
- సోమవారం ఉదయం మార్చులా వద్ద యాక్సిడెంట్
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు
- రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది




## వెంటిలేటర్‌పైన వైసీపీ...

- ఇరిగేషన్‌ను జగన్ గాలికొదిలేశారు.. మంత్రి నిమ్మల ధ్వజం
- ఈనామ్ పని చేయకపోతే వెంటనే ఆఫ్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేశామని
- ఉల్లి రైతుకు ఒక్క రూపాయు కూడా నష్టం జరగకూడదు
- వినియోగ దారుడుకి భారం కాకుండా మేలు జరిగేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని

# ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా

- ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే రూ. 7 కోట్లు
- రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లకు ప్రోత్సాహకం పెంపు
- ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంపు
- రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీ రూపకల్పన
- స్పోర్ట్స్ ఫర్ ఆల్ విధానంతో నూతన క్రీడా పాలసీకి సీఎం చంద్రబాబు ఆమోదం
- కొత్త స్పోర్ట్స్ పాలసీపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి**

ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్లు ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించారు. రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లు ఇవ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో



## జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

- ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుంది
- రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరింది
- ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది
- గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనది
- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు




## ఏపీ టెట్ ఫలితాల విడుదల..

- అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు
- టెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్
- అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్.. 1,87,256 మంది అభ్యర్థుల ఉత్తీర్ణత
- త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామన్న లోకేశ్



## మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

- వచ్చే నెల 31లోపు టెండర్లు పూర్తి
- హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లు
- సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు క్లోజ్
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

**అమరావతి**

అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 39 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని... ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి



## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

- ఢిల్లీ సర్కారును ప్రశ్నించిన 'సుప్రీం'
- దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది
- దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు?
- వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశం

# నేను హోమ్ మంత్రిని అయితే ఇలా ఉండదు



- నేను హెూంశాఖను తీసుకున్నానంటే...
- పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన
- పిఠాపురం సభకు హాజరు
- పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం
- బాధ్యతగా వ్యవహరించాలని హెూంమంత్రి అనితకు సూచన
- పరిస్థితి చేయి దాటితే తాను హెూం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

**పిఠాపురం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్... రాష్ట్రంలోని పోలీసులపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వ పాలనలో గరుడ్ అనే ఎస్పీ తనపై జులుం ప్రదర్శించాడని వెల్లడించారు. ప్రజలకు అభివాదం చేస్తుంటే, కూర్చోమంటూ తనను భయపెట్టే ప్రయత్నం చేశాడని వివరించారు. అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయకపోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని

# సంపాదకీయం

## సాహితీ మహారథి దాశరథి

"నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని నినదించి నిజాంపాలనపై కలం ఎత్తిన దాశరథి కృష్ణమాచార్య సాహితీ ప్రస్థానంలో అభ్యుదయ కవి. నిజాంకు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి..." ఓ నిజాము పిశాచమా? కానరాదు / నిన్నుబోలిన రాజు మాకెన్నడేని? అంటూపళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో నిజామాబాద్ జైల్లో(ఖిల్లా) ఉన్నపుడు, జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిని, అక్కడ నుంచే తన కవిత్వం ద్వారా పోరాటాన్ని కొనసాగించిన ధీశాలి దాశరథి కృష్ణమాచార్యులు. 'నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంబునకగ్గి పెట్టెద' అని ఆయన నినదించారు. 'నను గని పెంచినట్టి కరుణామయి నా తెలంగాణ' అని అంటూ దాశరథి పుట్టిన ప్రాంతంపై మమకారాన్ని చాటుకోవటంతో పాటు రుద్రవీణ కావ్యాన్ని తెలంగాణకు అంకితమిచ్చారు. 'అనాదిగా సాగుతోంది – అనంత సంగ్రామం అనాథునికీ ఆగర్భ శ్రీమంతునికీ మధ్య' అంటూ తనలోని సామ్యవాద ఆలోచనలను దాశరథి వ్యక్తీకరించారు.

తెలంగాణ ప్రజల కన్నీళ్లను 'అగ్నిధార'గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య. దాశరథి గా ఆయన సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22 న వరంగల్ జిల్లా (ప్రస్తుతం మహబూబాబాద్) చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బియ్యే చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి, హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. "మా నిజాం రాజు జన్మజన్మల బూజు".రైతుదే తెలంగాణము రైతుదే. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్' అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. ఆంధ్రమహా సభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదు లోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది, నిజాము ప్రభుత్వం. ఆయనతో పాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. . మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. "అగ్ని ధారను తన జైలు సహవాసి.. వట్టికోట అళ్వారు స్వామికి అంకితమిచ్చాడు. మరో కవితా సంపుటి రుద్రవీణను.. తెలంగాణా ప్రజలకు అంకితమిచ్చాడు. ఈయన రాసిన 'తిమిరంతో సమరం' కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందింది. 'కవితా పుష్పకం' అనే కావ్యానికి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. దాశరథి 'బాల సరస్వతి తెలుగు–ఇంగ్లీషు నిఘంటువును' రాశారు. గీతగోవింద వ్యాఖ్యానం చేశాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం దాశరథిని కళాప్రపూర్ణ అనే బిరుదుతో సత్కరించింది. 1953లో తెలంగాణా రచయితల సంఘాన్ని స్థాపించాడు. రుద్రవీణ, మహాంధ్రోదయం, మార్పు నా తీర్పు, ధ్వజమెత్తిన ప్రజ, మహాబోధి, పునర్నవం, అమృతాభిషేకం, నవమంజరి, గాలిబ్ గీతాలు, ఆలోచనా లోచనాలు, అమృతవల్లి, ధ్వజమెత్తిన ప్రజ (కవిత్వం ). మస్తిష్కంలో లేబరేటరీ ( విజ్ఞాన శాస్త్ర కవిత) తదితర 30 పుస్తకాలు వెలువరించాడు. రుబాయి, గజల్ ప్రక్రియలను మొదటిగా తెలుగులోకి అనుదించినది – దాశరథి. హీరాలాల్ మోరియా కవితలను తెలుగులోకి అనువదించాడు. ఆచార్య ఆత్రేయ తన దర్శకత్వంలో వచ్చిన 'వాగ్దానం' చిత్రంలో మొట్టమొదటి పాటను దాశరథితోనే రాయించారు. 'నా కంటిపాపలో నిలిచిపోరా/ నీ వెంట లోకాలు గెలువనీరా' అనే పాటలో దాశరథి చిన్న చిన్న పదాలతో చేసిన భావ ప్రకటన వింటే తనువు, మనసు పులకించకుండా ఉండవు. దాశరథి రాసింది మొదట ఈ పాటే అయినా, ఆయన పాటలు రచించిన 'ఇద్దరు మిత్రులు' సినిమా ముందుగా విడుదల అయింది. అందుకే 'ఖుషీ ఖుషీగా నవ్వుతూ' అనే పాటను దాశరథి మొదటి పాటగా చెపుతుంటారు. సినిమా పాటల కోసం ఖవ్వాలి అనే ఉర్దూ పాటల్ని అనుసరించారు. సినిమాల్లో వీణ పాటలు ఎక్కువ రాసిన ఘనత దాశరథికే దక్కుతుంది. పాటల రచయితగా దాశరథి చేసిన ప్రయోగాలు తెలుగు సినిమా ఉన్నంతకాలం నిలిచిపోతాయి. పొట్టివాడైనా గట్టివాడని చాలా మంది సంబోధించారు. ఈయన రాసిన నాటికల సంపుటి 'నవమి'. ఈయన మహాశిల్పి జక్కన అనే చారిత్రక నవల రాశారు. తెలుగు పతాకం ఎరుగని దిశయే లేదు.. తెలుగు వెలుగు దూరలేని కోశం లేదు.. అని అన్నారు."జండా ఒక్కటి మూడు వన్నెలది దేశం ఒక్కటే.." అన్నారాయన. అడుగడుగునా.. ఎడదనెత్తురు గడగడమని తాగినావు.. అంటూ నిజాం నిరంకుశ పాలనను ఎత్తిచూపాడు.తీగెలను తెంపి అగ్నిలో దింపినావు / నా తెలంగాణ కోటి రత్నాల వీణ." (అగ్నిధార ) ప్రాణము లొడ్డి ఘోర గహనాటవులన్ పడగొట్టి... తెలంగాణము రైతుదే, ముసలి నక్కకు రాచరికంబు దక్కునే". కోటి కోటి దీపాలనేనురా తెలగాణ నిగళాల తెగగొట్టి ఆకాశమంతను బాటలలో, కోటలలో నాటండి ప్రజల్లారా.. వేటాడండి తమస్సును.."అనాదిగా సాగుతోంది – అనంత సంగ్రామం / అనాథునికీ ఆ గర్భశ్రీనాథునికీ మధ్య". ఉన్నదాన్ని వున్న వాళ్లందరిలో పంచి / ఉన్నంతలో అందరం కలిసి భోంచేసి"...గతాన్ని కాదనలేను – వర్తమానం వద్దనబోను / భవిష్యత్తు వదులుకోబోను – కాలం నాకంఠమాల"...హింసాయుద్ధం ఔట్ డేటెడ్ అని నేనంటాను / శాంతి ఒక్కటే మానవ జాతికి సిరియగు సాల్వేషన్"... అంటూ చైతన్యదీప్తిని నింపారు. 1987 నవంబరు 5 న దాశరథి మరణించారు.


# సర్ప పూజకు ఉద్దిష్ట మైనది నాగుల చవితి

కార్తీక శుక్ల పక్ష చవితిని "నాగుల చవితి" అని పిలుస్తారు. ఇది సర్పపూజకు ఉద్దిష్టమైన దినం. కార్తీక శుద్ధ చవితి నాడు నాగవ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి చెపుతున్నది. శ్రీనాధుని శివరాత్రి మహాత్మ్యంలో ఇలా వర్ణింపబడినది. "చలి ప్రవేశించు నాగుల చవితి నాడు, మెరయు వేసవి రథసప్తమీ దివసమున, అచ్చ సీతు ప్రవేశించి బెచ్చు పెరిగి, మార్గశిర పౌష మాసాల మధ్యవేళ". పై గీతాన్ని బట్టి నాగుల చవితి కార్తీక మాసంలో వస్తుందని అర్ధమవు తున్నది. నాగులు, గరుడులు, వానరులు, రాక్షసులు, అసురులు వీరంతా వేరువేరు జాతుల వారంటారు మానవ శాస్త్రజ్ఞులు. అస్సాం దక్షిణ భాగంలో ఉన్న నాగాయ్ కొండలలో ఇప్పటికీ నాగజాతి వారున్నారు. నాగులకు, ఆంధ్రులకు ప్రాచీన కాలమునుండి విశేష సంబంధముంది. భారతావనిలో అనేక ప్రదేశాలలో నాగజాతి వారున్నట్లు చరిత్ర చెపుతున్నది. కాశ్మీర రాజులు తాము కర్కోటక నాగ రాజు సంతతి వారమని చెప్పుకునే వారు. నాగపూరు రాజన్యులు తాము పుండరీక నాగరాజు సంతతికి చెందిన వారమని ప్రకటించు కునే వారు. ఆంధ్రులూ నాగజాతి వారనే వాదన కూడా లేకపోలేదు. బౌద్ధ ధర్మమంటే నాగులకు ఆనురక్తి ఉన్నట్లు, బుద్ధునికి పరమ భక్తులై నాగులు బౌద్ధాన్ని ఆదరించి, అవలంబించారని బౌద్ధ వాజ్మ యంలో అనేక గాథలు తెలుపు తున్నాయి.ఏలాపత్ర నాగుడు, ముచిలింద నాగుడు మొదలైన వారు బౌద్ధ గాథలలో ప్రసిద్ధులు. దిక్కులను పాలించే లోకపాలకులకు, నాగులకు సంబంధమున్నట్లు బౌద్ధుల విశ్వాసం. అమరావతి, నాగార్జున కొండతో పాటు అవిభక్త కరీంనగర్ జిల్లాలోని ప్రాచీనమైన ధూళికట్ట తదితర ప్రాంతాలలో బౌద్ధ శిల్పాలలో నాగరాజుల, నాగి మల చిత్రాలున్నాయి. ప్రాచీనాంధ్రులు నాగులను కటి ప్రదేశం నుండి పైభాగమంతా మనిషి రూపంలో, క్రింది భాగమంతా సర్ప రూపాలలో చెక్కారు. నాగరాజు చిత్రాలకు తలపైన ఐదు పడగలుంటాయి. నాగినికి ఒక్కటే పడగ. భారతావనిలో నాగపూజ ఆదినుండీ ఆచరణలో ఉంది. గౌతముడు తన గృహ్య సూత్రాలలో పేర్కొనగా యజ్ఞ మంత్రాలలో నాగుల స్తుతి పేర్కొనబడింది. నాగశిలలు, నాగ కల్లులూ, ప్రతిమలు ప్రతి చోట



దర్శన మిస్తాయి. పుట్టిన బిడ్డలు చనిపోతుంటే సంతానం నిలవడానికి నాగ ప్రతిష్ఠలు చేయడం ఆరాధిం చడం ఆచారంగా ఉంది. పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి " నీటిని" ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా "రైతు" కు పంటనష్టం కలగకుండా చేస్తాయి. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయ పడుతూ ఉంటాయి. ఆదినుండీ ఆంధ్రులు, నాగారాధకులుగా ఉన్నారు.

"నన్నేలు నాగన్న నాకులమునేలు, నాకన్న వారల, నాయింటి వారల, అప్పుల మిత్రుల, నందరను నేలు, పడగ దొక్కిన, పగ వాడనుకోకూ, నడుము దొక్కిన నావాడను కొనుమూ తోక తొక్కిన తొలగుచు పొమ్ము, ఇదిగో! నూక నిచ్చెదను మూకను నాకిమ్ము, పిల్లల మూకను నాకిమ్ము" అని నాగేశ్వరుని ప్రార్థించడం అనవాయితీగా ఉంది. ఐదు తలల పాములను వెండితో గాని, మట్టి తోనైనా చేసి పూజించడం ఆచారం. చెవిలో చీము పట్టినా, వినపడక పోయినా, చెవులను బంగారు, వెండితో చేయించి శివాలయాలకు సమర్పించడం పరిపాటిగా ఉంది. అనంత, వాసుకి, శేష, పద్మనాభ కంబల, కర్కోటక, అశ్వతర, ధృతరాష్ట్ర, శంఖపాల, కాళీయ, తక్షక, పింగళి అని 12రకాల సర్పాలను ఒక్కొక్క నెలలో పూజించడం ప్రాచీన సాంప్రదాయంగా ఉండేది. ప్రపంచంలో శాస్త్రవేత్తలకు తెలిసిన దాదాపు అన్ని రకాల పాములున్న దేశం భారత దేశమే. మానవుని మానసిక శక్తికి హిందూదేశంలో పాము చిహ్నంగా ఉంది. మానసిక శక్తికి వేదాంత పరిభాషలో కుండలినీ శక్తి అని పేరు. నిస్సంగుల తపస్సు అంతా ఈ కుండలినీ శక్తిని లేపుటకే. కుండలినీ శక్తిని గ్రీకు భాషలో "స్పీరిమా" అంటారు. స్పీరిమా అంటే సర్ప వలయం. కుండలినిని సర్పంటైన్ గా పిలుస్తారు. శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను ' వెన్నుబాము' అని అంటారు. మూలాధారం నుండి సహస్రారము వరకు వెన్నెముక మధ్యనుండి సర్పాకారముగ కుండలినీ శక్తి అనబడు సుషుమ్నా నాడిని లేవ జూపడమే నాగపూజ ప్రధాన ఉద్దేశమని విజ్ఞుల భావన. కుండలినీ శక్తి మూలాధార చక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ...



రామ కిష్టయ్య సంగన భట్ల...

కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో ' సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విష సర్పపుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివసించే ' శ్రీమహావిష్ణువు నకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసే సత్కర్మనే నాగుపాము పుట్టలో పాలు పోయుటలోగల అంతర్యమని భావన.

# రాహుల్ గాంధీని దేశం నమ్ముతుంది

రాహుల్, కుల గణన ఎజెండాతో ఎలుగెత్తి చాటు తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం రాహుల్ ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణ నపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపరచింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి. గడిచిన 3 దశాబ్దాల కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో వచ్చిన రాజకీయ మార్పులు ఏమి లేవు. పాత మూస పద్ధతులతో స్థానిక ఆధిపత్య వర్గాల నిర్మాణంలోనే కాంగ్రెస్ కొనసాగడం ఆ పార్టీకి తీరని నష్టం చేసింది. కానీ మరోవైపు భారతీయ జనతా పార్టీ సోషల్ ఇంజనీరింగ్ ద్వారా అన్ని వర్గాలను ప్రభావితం చేస్తూ బలమైన పార్టీగా ఎదిగింది. కాంగ్రెస్ మాత్రం కేవలం పార్టీ నిర్మాణాన్ని కొన్ని కుటుంబాల చేతిలో పెట్టి అన్ని వర్గాలకు దూరం అయింది. భారతీయ జనతా పార్టీలో మోడీ నాయకత్వం బలపడ్డ కొద్ది రాహుల్ గాంధీ ఇమేజ్ గ్రాఫ్ తగ్గుతూ వచ్చింది. రాహుల్ నాయకత్వం వరుస ఓటములు చవిచూడటం, ఇటు పార్టీలో అటు సోషల్ మీడియాలో రాహుల్ ఇమేజ్‌కు పెద్ద గండి పడింది. అయితే వరుస అపజయాలకు రాహుల్ ఎన్నడూ కృంగిపోలేదు, చాలా హుందాగా ఓటమికి నైతిక బాధ్యత వహించాడు. అపజయాల నుండి విజయానికి బాటలు ఎలా వేయాలో అధ్యయనం చేశాడు.

కాంగ్రెస్ పార్టీకి ఎన్ని అపజయాలు ఎదురైన మొక్క వోని దీక్షతో ముందుకే సాగాడు. పార్లమెంట్ లోపల బయట కాంగ్రెస్ ఉనికిని నిలబెట్టే ప్రయత్నం గట్టిగా చేశాడు. కాంగ్రెస్ పార్టీని బలమైన భావజాలం మాత్రమే నిలబెట్టగలుగుతుందని నమ్మాడు, ఆచరించాడు. అందుకు కావలసిన మేధోమధనం చేశాడు. నిపుణులతో చర్చించాడు. మేధా వుల వద్ద ఆలోచనలు పంచుకున్నాడు. దేశంలోని సోషలిస్టులు, అంబేడ్కర్ వాదులు, బుద్ధిస్టులు, కమ్యూనిస్టు మేధావుల వద్ద ఆధునిక రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. అందుకే లౌకికవాద నినాదం సరిపోదని గ్రహించి సామాజికన్యాయం ఎజెండాను బుజాలకెత్తుకున్నాడు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అనే రెండు ప్రధాన రాజకీయ సూత్రాలను కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో చేర్చాడు. దేశ రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకు డు చేయని సాహసాన్ని భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించాడు. దేశంలో బలమైన భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్రమే సమాధానం చెబుతుందని రాహుల్ గాంధీ విశ్వసించాడు, ఆచరించాడు. ఆయన కృషి కొంతవరకు ఫలించింది. అనుకూల ఫలితాలు కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. అయితే, రాహుల్ ఉపన్యాసాలు కార్యక్రమాలు ప్రజలను ప్రభావితం చేసినంతగా కాంగ్రెస్ నేతలను ప్రభావితం చేయలేకపోవడం విషాదం. రాహుల్ మాట్లాడుతున్న రాజకీయ భాష మావోయిస్టుల భాష అని సాక్షాత్తూ భారత ప్రధాని అంటున్నారంటే ఆయన ఇమేజ్ రాహుల్ ప్రభ ఎంతమేర పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పు డు మారాల్సింది కాంగ్రెస్ నాయకత్వమే. మొత్తం కాంగ్రెసు పార్టీలో రాహుల్ రాజకీయ పరిభాషను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టే నాయకత్వం కనుచూపు మేరలో కనిపించకపోవడం ఆ పార్టీ సంబంధించినంత వరకు బావ దారిద్ర్యమే. అఖిల భారత కాంగ్రెస్ నుండి తెలంగాణ కాంగ్రెస్ వరకు ఒక్కరంటే ఒక్క నేత కూడా రాహుల్ రాజకీయ వ్యూహాన్ని అర్థం చేసుకున్నట్టు కనిపించరు. సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తి, ఉపాధి కల్పన, నిరుద్యోగం తదితర మౌలిక అంశాలపై రాహుల్ తప్ప ఒక్క నేత కూడా నోరు మెదపరు. కాంగ్రెస్ పార్టీకి దక్షిణాదిన బూస్టింగ్ ఇచ్చిన కర్ణాటక, తెలంగాణలో రాహుల్ ఆలోచన ఎంతవరకు ఆచరణ రూపు దాల్చుతుందన్నది మీడి యాలో కథనాలు చూస్తున్నాం. కులగణన ఎజెండాతో రాహుల్ ఎలుగెత్తి చాటుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మ కు నీరెత్తినట్టు ఉండటం ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణనపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపర్చింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి. ఒకవైపు సామాజిక న్యాయంపై రాహుల్ పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం పాత పద్ధతులు అవలంభిస్తున్నాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ రాజకీయ ఎజెండాను ఆచరణలో పెడితే రాహుల్ పరపతి పెరుగుతుంది. రాహుల్ ఆలోచనలకు భిన్నంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన సాగితే కాంగ్రెస్ పార్టీ తీరని నష్టం జరుగుతుంది. బలమై న భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్ర మే ఎదుర్కోగలుగుతుందన్న సత్యాన్ని రాహుల్ గ్రహించాడు.

అలాగే ఆయన ప్రధాన నాయకత్వం కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు దీనిని గ్రహించినప్పుడు మాత్రమే కాంగ్రెస్ బలపడుతుంది. లేకపోతే హర్యానా ఫలితాలే పునరావృతం అవుతాయి. హర్యానా ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు గుణపాఠం. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిణతి చెందాడని దేశం నమ్ముతుంది మారాల్సింది కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే.

## సునామీ విపత్తుల పట్ల సరైన అవగాహన అవసరం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

సముద్రంలో భూకంపాలు రావడం, వాల్కనో విస్పోటనాలు జరగడం, కొండచరియలు విరిగిపడడం, అగ్నిపర్వతాలు బద్దలు కావడం, ఉల్కాపాతం ఉద్భవించడం లాంటి విపత్తులు సంభవించినపుడు సముద్రపు అలలు నోళ్లు తెరుచుకొని ఉవ్వెత్తున 100 అడుగుల ఎత్తు వరకు ఎగిసిపడుతూ, గంటకు 800 కిమీ వేగంతో రాకాసి అలలు ప్రయాణిస్తూ, తీర ప్రాంత జనావాసాలను మహా విపత్తు ముంచేయడమనే సునామీ అని అంటాం. 26 డిసెంబర్ 2004 తొలి సారి హిందూ మహాసముద్రంలో భూకంపం రావడంతో ప్రపంచ చరిత్రలో ఓ అత్యంత విధ్వంసకర సునామీ రావడం, 14 దేశాలకు చెందిన 2,83,000 మందిని పొట్టన పెట్టుకోవడం చూసాం.భవిష్యత్తు తరాలను సన్నద్ధం చేద్దాం:

సునామీ అనబడే జపానీస్ పదానికి "హార్బర్ కెరటం" అని అర్థం. పసిఫిక్ మహాసముద్రంలో "రింగ్ ఆఫ్ ఫైర్" కారణంగా 80 శాతం వరకు సునామీలు సంభవిస్తున్నాయి. ఇలాంటి అత్యంత ప్రమాదకర సునామీ ప్రళయాల్లో నష్టాన్ని తగ్గించడానికి ముందస్తు గుర్తించడం, హెచ్చరికలు జారీ చేయడం, సత్వరమే చర్యలకు పూనుకోవడం, ఆధునిక పరిశోధనలతో సునామీ రాకను ముందే పసిగట్టడం, తీర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలను పెట్టుకొని 2015లో ఐరాస సభ్యదేశాలు తీసుకున్న నిర్ణయం ప్రకారం 2016 నుంచి ప్రతి ఏట 05 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ సునామీ అవగాహన దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ సునామీ అవగాహన దినం–2024 థీమ్‌గా "గత చరిత్ర నుంచి గుణపాఠం పొందుతూ తర్వాత తరాలను సన్నద్ధం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. సునామీ విపత్తుల నష్టాలను తగ్గించడం:

సునామీ విపత్తుల పట్ల విషయ పరిజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, విపత్తు ప్రమాదపు అంచున నివసిస్తున్న తీర ప్రాంత ప్రజలను సన్నద్ధంమచేయడం, గత సునామీ చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం, సునామీ బాధితులకు సంఘీభావం తెలియజేయడం, ఆధునిక డిజిటల్ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో సునామీలను ముందస్తు అంచనాలతో హెచ్చరికలు జారీ చేయడం, ప్రపంచ దేశాలు సమన్వయంతో పని చేయడం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని ఏకరువు పెట్టడం, రాబోయే తరాలకు సునామీ పట్ల కనీస జ్ఞానాన్ని అందించడం లాంటి అంశాలు సునామీ వల్ల జరిగే ప్రాణ ఆస్తి నష్టాలను పూర్తిగా తగ్గిస్తాయని గమనించాలి. పర్యావరణ కాలుష్యంతో సంభవిస్తున్న ప్రతికూల వాతావరణ మార్పుల కారణంగా కూడా సునామీలు ఎగిసిపడవచ్చని తెలుసుకుందాం. సునామీ విపత్తుల గూర్చి పూర్తి అవగాహనను ఆకలింపు చేసుకుందాం. సునామీలు నేర్పిన గత గుణపాఠాలను మరువకుండా రాబోయే రోజుల్లో రాకాసి అలల వలలో పడకుండా తీర ప్రాంత మానవాళిని కాపాడుదాం. సునామీ సృష్టించే విధ్వంసానికి అడ్డుకట్ట వేద్దాం.

# ఆపన్నులకు అండగా... రెడ్ క్రాస్ సంస్థ




రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు వెనక ఒక మానవతా మూర్తి స్ఫూర్తి ఉంది.స్విస్ పౌరుడు జీన్ హెన్రీ డునాంట్ 1859 లో ఒక వ్యాపార పర్యటనలో, ఆధునిక ఇటలీలో సోల్ఫెరినో యుద్ధం పరిస్థితులకు డునాంట్ సాక్షిగా నిలిచాడు. ఆ యుద్ధంలో 40వేల మంది మరణించారు, అధిక సంఖ్యాకులు గాయపడ్డారు. గాయపడిన వారికి సాయం అందకుండా, రక్షణ లేకుండా పోయిన హృదయ విదారక దృశ్యాలు కళ్ళారా చూశాడు. తన జ్ఞాపకాలు, అనుభవాలను ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో పుస్తకంలో రికార్డ్ చేశాడు. ఆ సంఘటన 1863 లో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్సి) ఏర్పాటుకు ప్రేరణనిచ్చింది. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవా సంస్థలన్నింటిలో అతి పెద్దది. అది మానవతా ఉద్యమంగా రూపు దిద్దుకుంది. అలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో బాధ పడుతున్న, పేదలను ఆదుకోవాలనే ఉద్దేశం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవానికి ప్రేరణగా నిలుస్తున్నది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ మే 08, 1863లో జన్మించారు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజున ఈ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కూడా.హెన్రీ డునాంట్,1859 జూన్ 24న వ్యాపారం పని మీద లావర్డి నగరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన వేలాది స్త్రీ పురుషులు ప్రథమ చికిత్స లేక మరణించడం చూశాక, హృదయ విదారకమైన దృశ్యం అయన మనస్సులో చెరగని ముద్ర వేసింది. తన స్వంత పని మరచిపోయి ఆపదలోనున్న వారందరికీ సహాయం చేశాడు.యుద్ధం ముగిసాక ఆయన ప్రజలందరికీ ... "యుద్ధాలలో గాయపడిన వారందరికి, తక్కిన వారందరూ సహాయం చేయాలి. ఇది మానవ ధర్మం." అని విజ్ఞప్తి చేశాడు. ఆయన విజ్ఞప్తి ప్రజలందరినీ ఆకట్టుకుంది. 1864లో జెనీవాలో అంతర్జాతీయ సమావేశం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థాపనకు 14 దేశాలు తమ అంగీకారాన్ని తెలిపాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత 14 వ అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ కమిషన్ శాంతికి ప్రధాన సహకారిగా రెడ్‌క్రాస్‌ను ప్రవేశ పెట్టింది. టోక్యోలో 1934లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ట్రూస్ సూత్రాలను ఆమోదించారు. అనంతరం రెడ్ క్రాస్ ను వివిధ ప్రాంతాలలో కూడా వర్తింప జేశారు.

యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే రెడ్‌క్రాస్ సొసైటీ.తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవ చేయడానికి మాత్రమే ఇది పరిమితమై ఉండేది. ఇంచుమించు ప్రపంచంలోని అన్ని దేశాలలోను రెడ్ క్రాస్ శాఖలు, యుద్ధ సమయాలలో, శాంతి కాలం లోను నిర్విరామంగా పనిచేస్తునే ఉంటాయి. జాతి, కుల, మత విచక్షణా భేదం లేకుండా నిస్సహాయులకు ఇది సేవ చేస్తుంది. శాంతి కాలంలో రెడ్ క్రాస్ కార్య కలాపాలు...ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరగకుండా చూడడం, త్రాగే నీటిని పరిశుభ్రంగా ఉంచటం, నర్సులకు శిక్షణ నివ్వడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నడపటానికి మంత్రసానులకు శిక్షణ, వైద్య శాలలను స్థాపించడం, రక్త నిధులు సేకరించడం, మొదలైన పనులు చేస్తుంటుంది.1965 వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, మానవత, నిష్పాక్షికత, సమ తౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ, ఐక్యత, విశ్వజనీయత...ఏడు ప్రాథమిక సూత్రాలు ఆమోదింపబడినవి. ఈ సూత్రాలను ఉద్యమం మొత్తంలో అమలు పరచాలని తీర్మానించ బడింది.1986 లో జరిగిన సదస్సులోనూ మార్పులు చేర్పులు జరిగాయి.1876 నుండి 1878 వరకూ జరిగిన రష్యా – టర్కీ యుద్ధ సమయంలో ఉస్మానియా సామ్రాజ్యం రెడ్ క్రాస్ కు బదులుగా రెడ్ క్రెసెంట్ ఉపయోగించింది. క్రాస్ గుర్తు క్రైస్తవ మతానికి చెందినదని, దీని ఉపయోగం వలన తమ సైనికుల నైతిక బలం దెబ్బతింటుందని టర్కీ ప్రతిపాదించింది. రష్యా ఈ విషయంలో సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించింది. 1929 జెనీవాలో జరిగిన సదస్సులో 19వ అధికరణ ప్రకారం ఆమోదం పొంది, స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ను తారుమారు చేసి తెల్లని బ్యాగ్‌డ్రాప్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచారు. అనేక దేశాలలో రానురాను దీని ఉపయోగం సాధారణ మయినది. రెడ్ క్రాస్ ప్రైవేట్ సంస్థ కింద 1863 లో స్థాపించిన, అలాగే 1919 లో స్థాపింపబడిన, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ (%×జ=జ%), అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సంఘాల సమాఖ్య (%×ఖీ=జ%), స్విట్జర్లాండ్ లోని జెనీవా నగరంలో ప్రధాన కేంద్రంగా అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి.హెన్రీ ద్యూనాండ్‌కు 1901లో తొలి నోబెల్ శాంతి బహుమతి లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ 1917, 44, 63 సంవత్సరాలలో మూడు సార్లు నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ ఉద్యమం ఒక అంతర్జాతీయ మానవతావాద ఉద్యమం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవాసంస్థ లన్నింటిలో రెడ్ క్రాస్ సొసైటీ అతి పెద్దది. ఈ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 9.7 కోట్ల మంది సభ్యులు (కార్యకర్తలు) ఉన్నారు. మానవతా వాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తూ వుంటారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, వయో భేదాలు లేకుండా సత్సంకల్పంతో పనిచేస్తూ వుంటారు. అత్యవసర పరిస్థితుల నుండి వారి ప్రాణాలను రక్షించడానికి రెడ్ క్రాస్ సంస్థలు ఎంతో కృషి చేస్తాయి. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో నేడు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ 1920 నవంబర్లో 5న స్థాపించబడి, ఢిల్లీ ప్రధానకేంద్రంగా విశేష సేవలు అందిస్తూ, ప్రజాదరణ పొందుతున్నది. ఐఆర్‌సిఎస్ 1920 లో స్వచ్ఛంద మానవతా సంస్థగా స్థాపించబడింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,100 కి పైగా శాఖల నెట్‌వర్క్‌తో, ఇది విపత్తులు , అత్యవసర సమయాల్లో సహాయం అందిస్తోంది, అలాగే పేదలు, బలహీనుల సంరక్షణను ప్రోత్సహిస్తుంది. ఇది ప్రపంచంలోని అతిపెద్ద స్వతంత్ర మానవతా సంస్థ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ , రెడ్ క్రెసెంట్ ఉద్యమంలో ప్రముఖ సభ్యసంస్థ. భారత రెడ్‌క్రాస్ మిషన్ అన్ని రకాల మానవతా కార్యకలాపాలను చేపట్టడం, ప్రోత్సహించడం చేస్తోంది.. మానవాళి బాధలను తగ్గించవచ్చు , నివారించవచ్చు తద్వారా శాంతికి మరింత సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదం చేస్తుంది.

## ఉప్పరి నర్సమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి: రాజాపేట గ్రామంలో మరణించిన ఉప్పరి నర్సమ్మ కుటుంబానికి సోమవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌట్ అచ్చాలు, సున్నంబటి బాబు, కానుగంటి మధు, పిండి కూర చింటూ, బొర్రరాములు, గౌటే మల్లేశం, ఉప్పరి భరత్, ఉప్పరి శంకరయ్య, ఉప్పరి సత్తయ్య, పంది బాలయ్య, చెరుకు కరుణాకర్, సున్నంబటి నరసయ్య, గొల్లన ప్రశాంత్, భాను, గణేష్, గౌటే భరత్, అవినాష్, పిండికూర మహేష్, గొల్లన ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన్న పి ఏ సి యస్ చైర్మన్ నరేందర్ రెడ్డి



అందోల్ ,నవంబర్04(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని బ్రాహ్మణపల్లి అక్సాన్ పల్లి గ్రామాలలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను పి ఏ సి యస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆందోల్ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏ ఈ ఓ మౌ నిక , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి పద్మనాభ రెడ్డి శివరాజ్ ప్రభాకర్ రెడ్డి మాసన్ పల్లి కృష్ణ శివకుమార్ రమేష్ గౌడ్ రాజిరెడ్డి విద్యాసాగర్ శ్రీకాంత్ గ్రామాల అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రగతినగర్ లో వైకుంఠ దామం ఏర్పాటు చేయండి...



కుత్బుల్లాపూర్, నవంబర్ 4,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని ప్రగతినగర్ ఆల్విన్ ఎక్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వీర్ భగత్ సేవక్ సభ్యులు. మర్యాద పూర్వకంగా కలిసి ప్రగతినగర్ లో వైకుంఠ ధామం ఏర్పాటుకు కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తగిన పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ నబీ షరీఫ్, కృష్ణంరాజు, బలవంత్ రెడ్డి, నర్సింహులు, సారయ్య, విజయ్ కుమార్, రమేష్, వీర్ భగత్ సేవక్ సభ్యులు ప్రెసిడెంట్ వంశీకృష్ణ, ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యల్ యచ్ పి యెస్' LHPS జిల్లా యువజన సెక్రెటరీ గా "భూక్య రవి నాయక్".



బాల్కొండ నవంబర్ 05. (వుదయం- ప్రతినిధి). భీంగల్ మండలం, రహత్ నగర్ గ్రామానికి చెందిన బుక్యా రవి నాయక్ లాంబడి హక్కుల పోరాట సమితి నిజామాబాద్ జిల్లా యువజన సెక్రెటరీ గా ఏకగ్రీవంగా నియామకం అయినరు. ఈ నియామక ప్రక్రియ జిల్లా యువజన అధ్యక్షులు మహిపాల్ నాయక్ మరియు జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ గార్ల సమక్షంలో జరిగిందని తెలిపారు. సెక్రెటరీ గా న ఎన్నిక అయినందున కష్టపడి పని చేసి జిల్లా నాయకత్వంలో మరిన్ని కార్యక్రమలలో అహర్నిశలు పని చేస్తానని అన్నారు. నియామకానికి సహకరించిన యువజన నాయకులకు, బంధుమిత్రులకు కృతజ్ఞత తెలిపారు.

## బిసి కమీషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ వాయిదా...

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):నేడు (మంగళవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి తెలంగాణ బిసి కమీషన్ నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల బహిరంగ విచారణ అనివార్య పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అట్టి విషయాన్ని తెలుపబడునని, ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిబిఎఫ్ పోరాటాల ఫలితమే హస్టల్ విద్యార్థులకు మెస్ చార్జిల పెంపు

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.




సంగెం నవంబర్ 4 వుదయం ప్రతినిధి దళిత, b గిరిజన,బిసి,విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగానే సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు డైట్ కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా దళిత,నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న సంక్షేమ హాస్టల్ లలో మెస్ చార్జీలను పెంచాలని,సంక్షేమ హాస్టల్ లను అద్యయనం చేసి, వివిధ దశలలో పోరాటం చేస్తూ, రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాల వ్యవధిలో డైట్,మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చేసి పేద విద్యార్థులకు అన్యాయం చెసిందన్నారు.డైట్ చార్జీలు బాలికలకు మరియు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100కు ప్రభుత్వం పెంచిందని వివరించారు.కాస్మోటిక్ చార్జీలు బాలికలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275లకు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచుతూ 10 రోజులలో అమలులోకి తీసుకు రావాలని అదేశించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ వీటిని పకడ్బందిగా చిత్తశుద్ధితో అమలుచేయాలన్నారు. విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి డైట్,మెస్ చార్జీలను పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క,పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు డిబిఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, న్యాయవాది కలకోటి మహేందర్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శులు మేకల అనిత,చుంచు నరేష్, నాయకులు పుల్యాల మంజుల,మరుపట్ల సుజాత,రాజు, గొడిశాల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి


### ఎ మనోహర్ జీఎం (సిపిపి)



బెల్లంపల్లి, నవంబర్04 (వుదయం ప్రతినిధి) 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని ఎ మనోహర్ జీఎం (కార్పోరేట్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) అధికారులకు సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. సోమవారం ఆయన బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. జీఎం శ్రీనివాస్ తో కలిసి ఖైరిగుర ఓసి కి లోని ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో అధికారులను ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపిట్ట, డోర్లి గ్రామాలకు వెళ్ళే మార్గం లో వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. వట్టి వాగు రిజర్వాయర్ రక్షణ కట్ట ను చూశారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగుర ఓసి పని స్థలాలు వీక్షించారు.పంపుల పనితీరు, నీటి పంపింగ్ పై అధికారులకు సూచనలు చేశారు. అంతకు ముందు జి ఎం కార్యాలయం లో అధికారులు ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఓ ఎం నరేందర్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ .. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి..

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు..



ఎల్కతుర్తి నవంబర్ 3 (వుదయం ప్రతి నిది) ఎల్కతుర్తి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్న ఊట్కూరి రాములు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు కేంద్రాలు . రేషన్ కార్డులు అందిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయి వారంగడుస్తున్న ఇంకా ఇంతవరకు రైస్ మిల్లులు అటాచ్మెంట్ చేయలేదని ఆయన అన్నారు


వరి కోతలు కోసి దాదాపుగా 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని పేరుకే మండలంలోని సూరారం దండేపల్లి బావు పేటు గోపాలపురం తది తర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదే అదురుగా చూసుకొని దళారులు తక్కువ ధరకు రైతుల కల్లాలలో కొనుగోలు చేయుచున్నారు వెంటనే రైస్ మిల్లర్లకు ఈ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు అదేవిధంగా రేషన్ కార్డులు అందించిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ చేపట్టాలని ఈ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుచున్నాను చాలా ఏండ్లుగా రేషన్ కార్డుల జారీ నిలిచిపోయిందని ఈనెల 6న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తారని రేషన్ కార్డులు ప్రామాణికంగా కాదని క్షేత్ర స్థాయిలో నిరుపేదలకు ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రభుత్వం రేషన్ కార్డ్స్ లేదా డిజిటల్ కార్డులు అందించాలని ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక చేస్తే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని చేకూరుతుందని ఆయన అన్నారు..

## తాజా మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్



రాయపర్తి నవంబర్ 4 (వుదయం ప్రతినిధి ):గ్రామాలలోవల్లెప్రగతిపేరిటవేంవ ుచేపట్టినకార్యక్రమాననికితూ ట్లుపొడిచినిధులు విడుదలచేయకుండాఆపుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నరసింహ నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు స్వచ్ఛందంగా పెండింగ్ బిల్లులకోసం హైదరాబాద్ లో పెద్దమ్మ గుడి, బంజారాహిల్స్ వద్ద ఆ ధర్నా కార్యక్రమం లో పాల్గొనకుండా ముందస్తుగా రాయపర్తి పోలీస్ స్టేషన్ లో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కాట్రపల్లి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గన్నరం మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ లను అరెస్ట్ చేశారు. ఈ సంఘటన తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు మునవత నర్సింహ నాయక్ పోలీస్ స్టేషన్ లో వారికి సంగిభావం తెలిపి, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ వెళుతున్న మాజీ సర్పంచ్లను తీవ్రంగా ఖండించారు. బిల్లులు ఇవ్వని వెడలా గ్రామస్థాయి మండల స్థాయి నిరాహార దీక్షలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో , మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నల రాజబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, పోగులకొండ వేణు, భాషణబోయిన సుధాకర్, అశ్రఫ్ పాషా, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పనికర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి)మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీస్ షీ టీమ్స్ ను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జిల్లాలో షి టీం చేపట్టినా కార్యక్రమాల గురించి, షి టీమ్ పని తీరు, ప్రజలు షి టీం ను ఉపయోగించాల్సిన అంశాల గురించి తెలియజేశారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ లేదా పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ అక్టోబర్ మాసంలో58 హాట్స్పాట్స్ ను సందర్శి%శీ%చి నిఘా ఉంచడం జరిగిందనీ, వేదింపులకు సంబందించి 07 ఫిర్యాదులు రాగ 05 ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదు చెయ్యడం జరిగిందనీ అన్నారు. 4 రెడ్ హ్యాండెడ్ కేసులు, 6పెట్టి కేసులు నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షి టీమ్స్ ను నేరుగా సంప్రదించలేని వారు 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పబ్లిక్ ప్లేసెస్, రైల్వే స్టేషన్, డిగ్రీ కాలేజీ లో, ఇంటర్ కాలేజి లో, స్కూల్స్ లో" మొత్తం 17 అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా కళా బృందాల ద్వారా కూడా షి టీం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్పి తెలిపారు.


## నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు, ప్రైవేటు పరిశ్రమలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని సరితమ్మ పేర్కొన్నారు. సోమవారం గద్వాల పట్టణంలోని అనంత కన్వెన్షన్ హాల్లో నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ పాల్గొన్నారు. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ ఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సరితమ్మ సూచించారు. గద్వాల నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలని, తెలంగాణ చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో గద్వాల నియోజకవర్గం ముందుండాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, మధుసూదన్ బాబు, సీనియర్ సిటిజన్ మోహన్ రావు, ఖలీం, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, డి.ఆర్.శ్రీధర్, శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, మహేష్, రంజిత్, మధు, సురేష్ శెట్టి, ఆత్మకూరు లక్ష్మణ్, నాగరాజు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల(ఎఫ్.ఏ.సి) ప్రిన్సిపాల్ గా ఎవి.నరేంద్ర రాజు.



బయ్యారం ,నవంబర్04 (వుదయం ప్రతినిధి): బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎఫ్.ఏ.సి) ప్రిన్సిపాల్ గా ఎవి.నరేంద్ర రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు.మండలంలో బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 1993 -94 విద్యాభ్యాసం చేసి ,2006 జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొంది,2014 జూనియర్ లెక్చరర్(తెలుగు) ప్రమోషన్ పొంది, 2024 సం,,లో జనరల్ ట్రాన్స్ఫర్ లో బదిలీపై బయ్యారం జూనియర్ కళాశాలకు వచ్చినట్లు తెలిపారు.గతంలో వీరి స్థానంలో ఏ.వీరస్వామి 2024 ఆగష్టు నుండి అక్టోబర్ 31 ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు.నరేంద్ర రాజు తండ్రీ భీమరాజు బయ్యారం మండలంలో జెడ్పిఎస్ఎస్ నందు గ్రేడ్ 1 తెలుగు పండిట్ టీచర్ గా ఉద్యోగం చెసి, ప్రమోషన్ పొంది జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహించారు.

భీమరాజు కు విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదంలో మరణించిడంతో కారుణ్య నియమకాల క్రింద ఉద్యోగం వచ్చిందని తెలిపారు.

దీనితో బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు. నూతన(ఎఫ్.ఏ.సి)ప్రిన్సిపాల్ గా బాధ్యత లు చేపట్టిన సందర్భంగా తోటి అధ్యాపక బృంధం,విద్యార్థులు అభినందించారు.

# బయ్యారం మండలంలో కోరం కనకయ్య పర్యటన.

-సిఎంఆర్ చెక్కుల పంపిణీ.

-పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు.



బయ్యారం (,నవంబర్04(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పర్యటన,పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బయ్యారం సోసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ఆద్వర్యంలో వారి కార్యాలయంలో బాదితులకు సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు,అనంతరం బయ్యారం పెద్ద చెరువులో చేప పిల్లలను విదిల్చారు. కొత్తగూడెం గ్రామంలో పూనెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బయ్యారం మండలం గీత కార్మికుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందచేశారు. గీత కార్మికులు మండలంలో 200 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని వృత్తి నిర్వహిస్థున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుండి ఎటువంటి నష్ట పరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు సేఫ్టి పరికరాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. అనంతరం కొత్తపేటలో ఐకెపి ఆద్వర్యంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రంను ఈ మద్య కాలంలో కోట్ల రూపాయలు నిరుపేదల నుండి తీసుకొని ఉడాయించిన, కైరంకొండ గణేష్, రామసహాయం జానకి ల దగ్గర నుండి డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యే ఎదుట బాదితుల ఆవేధన వ్యక్తం చేశారు. అందరికి న్యాయం జరిగేలా చూస్థామని బాదితులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ బి.విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఏపిఓ నర్సింహారావు,-నాయకులు తిరుమల ప్రబాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్,వెంకటపతి, వేల్పుల శ్రీను,వగడాల శ్రీనివాస్, సత్యానారాయణ ,ఆకుల శ్రీను,మత్సకారుల నాయకులు, వెలుగు సిసి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్య పథకాల పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ నవంబర్ 04(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ప్రాధాన్య పథకాల పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై జిల్లా అధికారులు మొదలుకొని, గ్రామస్థాయి వరకు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నదని, సంబంధిత శాఖల అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా పద్ధతి ప్రకారం ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరో కార్యక్రమం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే అతిముఖ్యమైందని, ఈ సర్వే కేవలం సమాచార సేకరణకు మాత్రమే ఉద్దేశించిందని ఆమె స్పష్టం చేశారు. ఈ సర్వేలో భాగంగా ఈనెల 6 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకుగాను జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా తయారు అనంతరం ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య సంస్థలు కాకుండా మనుషులు నివసిస్తున్న అన్ని ఇండ్లకు వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించాలని, వివరాల సేకరణ అనంతరం ఆ ఇంటికి స్టికర్ ను అతికించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం అవసరమని, 100% చిత్తశుద్ధితో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కాగా ఈ సోమవారం (45) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం పింఛన్లు, విద్య ,ఉపాది,వ్యక్తిగత అంశాలు, తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ఉన్నారు.

# కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ నవంబర్ 04(వుదయం ప్రతినిధి): సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లతో కోరారు. సోమవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఎన్యుమరేటర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. సామాజిక, ఆర్థిక ,విద్య, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఆమె స్పష్టతనిస్తూ ఇది జనగణన, కుల గణన కాదని చెప్పారు. కేవలం సమాచార సేకరణ మాత్రమేనని అన్నారు. ఎన్యుమరేటర్లు మున్సిపల్, గ్రామస్థాయిలో వార్డు నుండి మొదలుకొని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ, నమోదును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అలాగే సర్వే నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహమద్, తదితరులు హాజరయ్యారు

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



వర్ధన్నపేట నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): మండలం చెన్నారం గ్రామంలో ఏపేన్ బాపిస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రగతి సేవా సమితి వారి సహకారంతో నూతన ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ నీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు ఈ వాటర్ ప్లాంట్ ను నా సొంత నిధులతో బోర్ వేపిస్తాను అని అలాగే మీకు ఏ సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని తెలియజేశారు. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను పేదల ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాపిస్ట్ చర్చ్ కి భవన నిర్మాణం కోసం ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకువెళ్లి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇటీవల గ్రామంలో మరణించిన బర్ల లచమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మాజీ తాజా సర్పంచ్ మారుపట్ల అరుణ సాయికుమార్ ,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా...




కుత్బుల్లాపూర్, నవంబర్ 4,(వుదయం ప్రతినిధి ),యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కరీంనగర్ లో కాసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నియోజకవర్గ యువత నుంచి విశేష స్పందన లభించింది. నవంబర్ 03వ తేదీ ఆదివారం కరీంనగర్ లోని టీఎన్జీవో హాల్ లో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు హాజరు అయ్యారు. ఈ మేళాలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నిరుద్యోగ అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు. ఫ్రెషర్స్ తో పాటు ఎక్స్ పీరియన్స్ ఉన్న అభ్యర్థులు కూడా పాల్గొన్నారు. 2016 నుంచి 2024 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఎంటెక్, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఫార్మ్, బీఫార్మ్, తో పాటు ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిగ్రీ, ఇంటర్, టెన్త్, ఐటీఐ డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్టర్ అయ్యారు. ఈ జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు 5వేల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందించారు. ఐటీ, ఐటీఈఎస్, మేనేజ్ మెంట్, బ్యాంకింగ్, ఫార్మా, మార్కెటింగ్, కోర్ టెక్నికల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలతో పాటు వివిధ కేటగిరీల్లో ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు.

# సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండకుండా, పూర్తి జాగ్రత్తగా వివరాలు సేకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ నవంబర్ 04(వుదయం ప్రతినిధి): ఈనెల 6 నుండి చేపట్టనున్న సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై టామ్ టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, హలియా మున్సిపాలిటీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దని, పూర్తి జాగ్రత్తగా వివరాలు సేకరించాలని కలెక్టర్ అన్నారు. కేటాయించిన ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని, సర్వే కి వెళ్లిన సమయంలో ఒకవేళ ఎవరైనా ఇంట్లో లేనట్లయితే మరోసారి ఆ ఇల్లును సందర్శించాలని, వివరాలు సేకరించిన తర్వాత ఇండ్లకు స్టిక్కర్ అతికించాలని చెప్పారు. ఎన్యుమరేటర్లు 6 తేదీ నుండి సర్వే కు వస్తున్నందున జిల్లాలోని గృహ కుటుంబ యజమానులందరు ఆధారాలతో సహా అందుబాటులో ఉండాలని కోరారు. సమగ్ర సర్వేను వివరాలను గోప్యంగా ఉంచాలని, పూర్తి శ్రద్ధగా పనిచేసి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందని, అందువల్ల బాధ్యతగా సర్వే చేయాలని చెప్పారు. ఈ సర్వే కేవలం రాష్ట్రంలో సమాచార నిమిత్తం, ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే ఫారాలలోని ఖాళీలను ఎలా పూరించాలో తెలియజేయడమే కాకుండా ప్రశ్నావలి పై ఎన్యుమరేటర్లకు వివరంగా తెలియజేశారు. హలియా మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి ,మండల ప్రత్యేక అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలి.

## రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 04 ( వుదయం ):రుణమాఫీ జరుగని రైతులకు రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేయాలనే సంకల్పంతో రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేసినప్పటికి క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులకు సైతం రుణమాఫీ కావడం లేదని రైతులు ఆందోళన చెందిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, అర్హులైనప్పటికి రుణమాఫీ జరుగని రైతుల కోసం ప్రత్యేకంగా జాబితా రూపొందించి, ఆయా బ్యాంకుల పరిధిలోని రైతులకు రుణమాఫీ చేసే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్, కోరుట్ల కోరుట్ల మండలం పైడిమడుగు, మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని కెనరా బ్యాంకులో పంట రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జరగలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటున్నప్పటికి పంట రుణాలు మాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో వివరించారు. బ్యాంకు అధికారుల తప్పిదంతో అర్హులైన రైతులు పంట రుణాలు మాఫీ పొందలేకపోయారని, పంట రుణమాఫీ పోర్టల్లో పరిశీలించగా, అర్హులైన రైతుల జాబితాను బ్యాంకు అధికారులు పంపలేదని తెలిసిందన్నారు. మొగిలిపేటలోని కెనరా బ్యాంకు పరిధిలోని రైతులు పంట రుణాలకు అర్హులని బ్యాంకు మేనేజర్ సైతం ధృవీకరించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ, విచారణ చేపట్టి, అర్హులైన రైతులకు పంట రుణాలు మాఫీ జరిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కమిషనర్ కు లేఖలో సూచించారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ సంబంధిత లేఖ కాపీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కూడా అందజేశారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదరులు తమ సమస్యలను ఆర్డిఓ మంగిలాల్ తో కలిసి స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఐకేపీ వివోఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



బెల్లంపల్లి, నవంబర్04 (వుదయం ప్రతినిధి)ఐకేపీ వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బీమా సౌకర్యం 10 లక్షలు ప్రకటించాలనిఐకేపీ ఉద్యోగుల సంఘం బెల్లంపల్లి మండల అధ్యక్షుడు పొట్ట పోశం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఐకేపీ వివోఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని లేని యెడల ఈ నెల 11, 12 తేదీల్లో 48 గంటలు మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని తెలియజేస్తూ ఎంపిడిఓ, ఐకేపీ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎంపిడిఓ మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఏపీఎం లకు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కందుల అశోక్, ప్రచార కార్యదర్శి, కామెరా వెంకటస్వామి,డి కవిత, మల్లేశ్వరి, భాగ్యలక్ష్మి, సరిత, మంజుల, శివ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం.

## నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం.



తానూర్ మండలంలోని కోలుర్ గ్రామం లో లిఅన్న బహు సాటే కమ్యూనిటీ హాల్లి భవన నిర్మాణం ప్రొసీడింగ్ కాపీని అందజేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ జి విఠల్ రెడ్డి నిర్మల్ జిల్లా తానూరు మండలం. నవంబర్ 04 వుదయం విలేఖరి మండలం లోని కోలూరు గ్రామంలో అన్న బాహు సాటే కమిటీ హాల్ నిర్మాణం కోసం సుమారు 2 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని ఈరోజు కుల సంఘ సోదరులకు అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు లిమన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయురాలు సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి విఠల్ రెడ్డి గారులి . ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగరాబాయి రాజన్న. మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే మాజీ ఏఎంసి డైరెక్టర్ చిలింకర్ గంగాధర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ తులసి రామ్, నందుగం సర్పంచ్ గని,ధర్మేందర్,బాబు లక్ష్మణ్, గంగాధర్, వికాస్, రవి, ధర్మేందర్, పప్పు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వంగవేటి రామారావు పై కేసు నమోదు చేయాలి

కోదాడ టౌన్ నవంబర్ 4(వుదయం) కోదాడ మున్సిపాలిటీ పడిదిలోని కొమరబండ లో వంగవీటి రామారావు రెండు రోజుల క్రితం యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాదిగలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, మాదిగ కులపు వాళ్ళు చదవలేదు వాళ్ళకి అర్హతలేదు కాబట్టి నా హయాంలో మాలలకి నేనే అన్ని ఉద్యోగాలు ఇచ్చాననీ అనటం తో రెండుకులాల మధ్య గొడవలు అయ్యేలా ఉన్నాయనీ, కొమరబండ మాదిగ జాతి మనోభావాలు దెబ్బ తినడంతో కోదాడలో రంగా థియేటర్ సెంటర్లో వంగవీటి రామారావు దిష్టిబొమ్మను దగ్ధం చేసి అతనిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి , అతని హయాంలో ఇప్పించిన ఉద్యోగాల పై దర్యాప్తు జరిపించాలనీ కొమరబండ 11 వార్డు మాదిగ యువత ర్యాలీ చేసిన అనంతరం కోదాడ డిఎస్పీ, రూరల్ పోలీస్ స్టేషన్ లలో దరఖాస్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ పెద్ద దేవపంగు ప్రసాద్, మత్స్య శాఖ వైస్ చైర్మన్ దేవపొంగు ముత్తయ్య, సూరపల్లి నరేష్, జై భీమ్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ దేవ పొంగు వికిల్ ,గోవింద నవీన్ గుండె పొంగు గోపి హుషాన్ భాగ్యరాజు నాగార్జున. అనిల్ .అశోక్. రవి గోపి. నవీన్. దేవపంగు ప్రశాంత్. కాంతారావు . సతీష్.తదితరులు పాల్గొన్నారు.

# న్యూసెన్స్ కేసులో ముగ్గురు బైండోవర్




జన్నారం,నవంబర్ 4(వుదయం విలేఖరి) న్యూసెన్స్ కేసులో ముగ్గురు వ్యక్తులను స్థానిక తహసిల్దార్ రాజ మనోహర్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్సై రాజవర్ధన్ పేర్కొన్నారు.ఆదివారం రాత్రి సమయంలో మద్యం సేవించి జన్నారం బస్టాండ్ వద్ద న్యూసెన్స్ చేసిన పోనకల్ గ్రామానికి చెందిన ఏండి.అవేజ్,ఏండి టాబ్రేజ్,సీహెచ్ కార్తీక్ లపై పెట్టి కేసు విధించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి మరల ఇటువంటివి పునరావృతం కాకుండా స్థానిక తహసీల్దార్ ముందు సోమవారం రోజున బైండోవర్ చేశారు.

# డిగ్రీ విద్యార్థిని చెయ్యి కోసి పరారైన ప్రేమోన్మాది



మెదక్, ( 2024 నవంబర్ 04 వుదయం ప్రతినిధి : డిగ్రీ కళాశాల వద్ద ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థిని ప్రేమోన్మాది చేతన్ అనే వ్యక్తి కత్తితో దాడి చేయగా ఆమె కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ మున్సిపల్ పరిధిలోని అవుసులపల్లి కి చెందిన విద్యార్థిని హైదరాబాద్ లో చదువుతుండగా పరిచయం ఏర్పడిందని అంటున్నారు. సోమవారం ఉదయం 8:30 ప్రాంతంలో పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థినితో ఘర్షణ పడ్డ చేతన్ వెంట తెచ్చుకున్న కత్తి తో ఆమె పై దాడి చేయగా చేతు అడ్డుపెట్టి తప్పించుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఆమె కుడి చెతుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వం ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ లు నిందితుని కోసం గాలిస్తున్నారు.

## వరుస హత్యలు... పోలీసులకు సవాల్ - ఒకే తరహా హత్యలు.. ! - నిఘా నేత్రం నామమాత్రం.. ?

మెదక్, ( 2024 నవంబర్ 04 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. ఆదివారం రోజు చిన్న శంకరంపేటలోని పద్మనాభ స్వామి ఆలయం వద్ద గల బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడు ఎవరు, ఎవరు చంపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అక్టోబర్ నెల 24 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇదే తరహాలో గుర్తుతెలియని వ్యక్తి కాల్చబడి, పక్కనే బండరాయి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. కొన్ని రోజుల వ్యవధిలో రెండు ఒకే తరహా హత్యలు జరగడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వ్యక్తులు హత్యకు గురవుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్టోబర్ నెల 24 న ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన హత్య కేసు నమోదు చేశారు. ఇప్పటికీ ఆ కేసును ఛేదించలేకపోయారు. చనిపోయింది ఎవరనేది తెలియక ముందే మరో హత్య జరగడం స్థానికంగా కలకలం రేపింది. రెండు హత్య పోలీసులు సవాల్ గా తీసుకొని విచారణ చేస్తున్నారు.

# రెచ్చిపోతున్న పెట్రోల్ దొంగలు

మెదక్, ( 2024 నవంబర్ 04 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల కేంద్రంలో పెట్రోల్ దొంగలు రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి ఇంటిముందు పార్కు చేసిన బైక్‌లో తెల్లారేసరికి పెట్రోల్ దొంగిలిస్తున్నారు. దీంతో ఇంటి ముందు బైక్‌లను పార్కు చేసేందుకు వాహనదారులు భయపడుతున్నారు. మండలంలో ఒక వ్యక్తి తన ఇంటికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించగా పెట్రోల్ దొంగతనం వెలుగులోకి వచ్చింది... ఇప్పటికైనా పోలీసులు రాత్రి ప్రత్యేక నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం చరిత్ర ఫోటోలు అమ్ముకొనుటకు, ఫోటోలు తీయుటకు పొందు హక్కులకు సంబంధించి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలము ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 5వ తేదీన 12 గంటల నుండి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.1-12-2024 నుండి30-11-2025 వరకు సంవత్సర కాలానికి చరిత్ర పుస్తకాలు ఫోటోలు అమ్ముటకు రెండు లక్షల 50 వేలు, ఫోటోలు తీయుటకు రెండు లక్షలు డిపాజిట్ గా ఈ ఓ ఎస్ కే ఎం ఎస్ డి పేరున డిపాజిట్ కోసం చెల్లించాలని తెలిపారు. టెండర్లు పాల్గొనదలచిన వారు టెండర్ షెడ్యూల్ లో పొందుపరిచిన షరతులు గమనించగలరని వెల్లడించారు

# బాధితులకు ట్రస్ట్ సహకారం....



దుమ్ముగూడెం మండలం ,నవంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సిపిఎం దుమ్ముగూడెం మండల కమిటీ యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పి నారాయణరావుపేట గ్రామం ఇండ్లు కాలిపోయిన కుటుంబం కూరం ప్రశాంత్ భార్య లక్ష్మి నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన రోజు వ్యవసాయ కూలి పనులకు వెళ్లారు ఇంట్లో ఎవరూ లేని సమయాన కరెంటు షార్ట్ సర్క్యూట్ ఇల్లు కాలిపోయినది వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఎవరైనా దాతలు చిరు ఆర్థిక సాయం చేసి దాతలు ముందుకు రావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కోరారు నేను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిరు సహాయం అన్ని రకాల నిత్యవసర సరుకులు వంట సామాగ్రి అందజేయడం జరిగిందని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కట్టివ్వాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శీను బాబు,స్థానిక ఎంపీటీసీ పెనుబలి సీతమ్మ, కూర్మం వీరభద్రం,పెనుబల్లి ప్రసాద్, కొమరం వీరాజ్, మడివి అర్జున్, జయమ్మ, కూరం పద్మ, వెంకటేశ్ ,శ్రీకాంత్ సమ్మయ్య, ఇంకా తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్గో పాయింట్ ను ప్రారంభించిన డిపో మేనేజర్ శ్యాంసుందర్

**మణుగూరు నుండి పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు**



పినపాక నియోజకవర్గం,నవంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డులో ఆర్టీసీ కార్గో పాయింట్ ను ప్రారంభించిన మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్. వివిధ ప్రాంతాల నుండి ఆర్టిసి కార్గో సర్వీస్ లు గ్రామ గ్రామానికి విస్తరించి డోర్ డెలివరీ చేయుటకు మీ ముందున్నామని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోపరుచుకోగలరని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మణుగూరు సురక్ష బస్టాండ్ నుండి ప్రతి ఆదివారం అనగా ఈనెల 3.10.17.24. తేదీలలో రాత్రి 8 గంటలకు 9 గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. పంచారామాలైన అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట పుణ్యక్షేత్రాలను సోమవారం దర్శించుకొని తిరిగి మణుగూరు చేరుకుంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దలకు రూ.1860 రూపాయలు పిల్లలకు రూ.960 రూపాయలుగా రాను పోను ప్రయాణానికి టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నవరం వెళ్లే భక్తుల సౌకర్యార్థం డీలక్స్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

పెద్దలకురూ. 800 రూపాయలు పిల్లలకు రూ. 430 రూపాయలు టికెట్ గా ధర నిర్ణయించడం జరరిగిందన్నారు. తక్కువ రవాణా చార్జీతొ ఆర్టీసీ కల్పించిన ఈ సదా అవకాశాన్ని భక్తులు వినియోగించుకొని పుణ్యక్షేత్ర ల ను సందర్శించి దైవ కృపకు పాత్రులు కాగలరని సూచించారు పూర్తి వివరాలకు 9959225963 అనే ఫోన్ నెంబర్ ను అని సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ పీవీ రెడ్డి, కార్గో టీం లీడర్ హరి వర్మ, రవి ఏజెంట్ జి ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# కమ్మవారి కార్తీక మాసవనభోజనాలను విజయవంతం చేయాలి



అనంతగిరి (వుదయం అక్టోబర్ 04) పవిత్రమైన కార్తీక మాసంలో నిర్వహించే కమ్మవారి వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు నలజాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని గింజుపల్లి రఘు ఇంటి ఆవరణలో వనభోజన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు . కార్తీక వన భోజనాలను దొరకుంట ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వద్ద ఎర్నేని వెంకటరత్నంబాబు తోటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమ్మ కులస్తుల భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాతులూరి హనుమంతరావు , రావెళ్ల సత్యనారాయణ నెల్లూరు వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, గింజుపల్లి రఘు ,గింజుపల్లి వెంకటేశ్వర్లు, కనగాల వీరయ్య, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం లో మహా అన్నప్రసాద కార్యక్రమం.

**ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**



పరకాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి సోమవారం ను పురస్కరించుకొని మహా అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి రమాదేవి దంపతుల చేతుల మీదుగా నిర్వహించగా ఇట్టి మహా అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై మహా ప్రసాద వితరణ కార్యక్రమంను ఆలయ సన్నిధానంలో పూజా కార్యక్రమాల అనంతరము ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి విచ్చేసిన పరకాల పరిసర గ్రామాల భక్త మహాశయులు స్వామివారికి అతి శ్రేష్టమైన కార్తీక మాసంలో స్వామిని దర్శించుకుని మహా అన్న ప్రసాదములను సేకరించిన భక్తులు భక్తి పారవశంతో పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో పరకాల నడి కూడా బిఆర్ఎస్ నాయకులు మహిళా కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభయ పై అత్యాచారం చేసి చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

**ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు, ముస్కే. జ్యోతి**



బెల్లంపల్లి, ,నవంబర్04(వుదయం ప్రతినిధి): కలకత్తాలో జూనియర్ డాక్టర్ "అభయ" పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ముస్కె. జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా (కాంటా చౌరస్తా) వద్ద, నర్సింగ్ విద్యార్థులతో, పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.నేడు సుప్రీంకోర్టుకు షీల్డ్ కవర్లో సిబిఐ, నివేదిక,నిందితులు ఎంతటివారైనా కఠినంగా బహిరంగంగా శిక్షించి" అభయ"కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానిక వాతావరణన్నిదుర్మార్గులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కలకత్తాలాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తి లాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.మహిళలు తమను తాము కాపాడుకోవడానికి సాంప్రదాయబద్ధమైన ఆయుధాలతో ఆత్మరక్షణ చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, జిల్లా నాయకురాలు రాజక్క, నర్సింగ్ విద్యార్థినులు ,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం పై వుదయం లో వచ్చిన కథనానికి అధికారుల స్పందన



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 04 (వుదయం ప్రతినిధి)పల్లె ప్రకృతి వనంలో ఉన్న వివిధ సమస్యల పట్ల "వుదయం"లో ఈనెల 02వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారుల స్పందించారు. చుంచుపల్లి మండల పరిధిలోగల గౌతమ్ పూర్ పంచాయతీ పరిధిలో సీటు పల్లె ప్రకృతి వనం లో ఉన్న వివిధ సమస్యల పట్ల వచ్చిన కథనానికి అధికారులు స్పందించి. అక్కడ ఉన్న సమస్యలను పర్యవేక్షించి పంచాయతీల్లో ఉన్న మూడు ప్రకృతి వనాల్లో నీటి సదుపాయం కోసం ఏర్పాటుచేసిన బోర్లు పనిచేయటం లేదు వాటినికూడా రిపేరు చేపించి చెట్లకు నీరు అందిస్తామని చుంచుపల్లి మండలం ఇన్చార్జ్ ఎంపీ ఓ ,సత్యనారాయణ అన్నారు. ప్రకృతి వనంలో ఉన్న ముళ్ళ పొదలను చెత్తను తీసేసి పల్లె ప్రకృతి వనాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీకి చెప్పారు. పంచాయతీ సిబ్బంది పల్లె ప్రకృతి వనంలో పనులను ప్రారంభించారు.

# ఐకేపీ వివోఏ ల సమస్యలు పరిష్కరించండి.



వెల్దండ నవంబర్ 4 (వుద యం ప్రతినిధి ) ఐకెపి వివో ఏ లా పరిష్కరించాలని మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు సోమవారం మండలంలోని వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్న విఓఏ లు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఏపియం రాములు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు


సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకుగత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్ప్ నుండి ?5000 రూ౹౹ఎ గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000 రూపాయలు కలిపి మొత్తం ? 8000 గౌరవ వేతనం ఇవ్వాలి. కానీ గ్రామసంఘం నుండి ఇవ్వాల్సిన ?3000 ఇవ్వడం లేదు.గ్రామ సంఘాల నుంచి ఇవ్వాల్సిన ?3,000 గౌరవ వేతనాన్ని వెంటనే ఇవ్వాలిఅదేవిధంగాస్త్రీనిధి రికవరీ మొత్తం వివోఏలు చేస్తున్నప్పటికీ లిగత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘాలకు లకు వెంటనే చెల్లించాలిగ్రేడింగ్ పేరుతో వివో ఏ లకు వేతనాలు ఇవ్వడం లేదు దీనివల్ల వివో ఏలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లిగ్రేడింగ్ పద్ధతిని తీసివేసి ప్రతి నెల 1వ తారీఖున వేతనాలు ఇవ్వాలిప్రభుత్వ హామీ ప్రకారం 20 వేల వేతనం ఇవ్వాలిలిలి20 లక్షల సాధారణ బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలిలిగ్రామ సంఘాలలో లాప్టాప్ సౌకర్యం లేక ఉన్న ఫోన్లు సపోర్ట్ చేయక ఆన్లైన్ పనులు చేయలేకపోతున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్ ,నెట్ సౌకర్యం కల్పించాలిలిప్రతి మూడు నెలలకు ఒకసారి చేసే వివో ఏ రెన్యువల్ పద్ధతిని తీసివేయాలిలి

మా డిమాండ్స్ లను అమలు చేయని పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, మణిపాల్ , మండల కార్యదర్శి వసంత జహేదా జ్యోతి సత్యవతి సునిత లక్ష్మీ ధన్సింగ్ వివోఏ లందరూ పాల్గొన్నారు

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులు నవంబర్ లోగా పూర్తి చేయాలి.... మంత్రి ఉత్తమ్




కోదాడ టౌన్ నవంబర్ 4(వుదయం )కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల నీటిపారుదల లిఫ్ట్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ పంచాయతీరాజ్ విద్యుత్ విద్యాశాఖ అధికారుల సమీక్ష సమావేశాన్ని కోదాడ పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ద్వారా 53000 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో 1541 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నామని కాంట్రాక్టర్లు నవంబర్ చివరిలోగా నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే మొత్తం పద్మావతి జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ ఆర్డీవో సూర్యనారాయణ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



## టీ, బిస్కెట్ల నుంచి ఆయిల్, షాంపూ వరకు పెరగనున్న ధరలు



సామాన్యుడు మరోసారి ద్రవ్యోల్బణం బారిన పడబోతున్నాడు. టీ, బిస్కెట్లు, నూనె, షాంపూ వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరగవచ్చు. నిజానికి అధిక ఉత్పత్తి ఖర్చులు, ఆహార ద్రవ్యోల్బణం కారణంగా ఎఫ్ఎంసిజి కంపెనీల మార్జిన్లు జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో క్షీణించాయి. దీని ప్రభావం పట్టణ ప్రాంతాల్లో వినియోగంపై కనిపిస్తోంది. దీని కారణంగా ఇప్పుడు కంపెనీలు తమ ఉత్పత్తులను ఎక్కువ ధరకు విక్రయించవచ్చు. కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను కూడా పెంచాలని సూచించాయి.హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ నుండి గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వరకు, మారికో, ఐటీసీ, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో పట్టణ వినియోగం తగ్గుముఖం పట్టడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలు ఊహించిన దానికంటే తక్కువగా ఉన్నాయని కంపెనీ చెబుతోంది. ఎఫ్ఎంసిజి సెక్టార్ మొత్తం అమ్మకాలలో పట్టణ వినియోగం వాటా 65-68 శాతం. సెప్టెంబరు త్రైమాసికంలో, పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విక్రయాలు కనిపించాయి. జిసిపిఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సుధీర్ సీతాపతి ప్రకారం.. రెండవ త్రైమాసికంలో నష్టం స్వల్పకాలిక ఎదురుదెబ్బ తగిలింది. ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా మార్జిన్‌లను రికవరీ చేస్తుంది. ఈ కాలంలో అధిక ఆహార ద్రవ్యోల్బణం, పట్టణ డిమాండ్ తగ్గుదల కూడా క్షీణతకు కారణాలుగా పేర్కొంది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో సునీల్ డిసౌజా ప్రకారం.. పట్టణ ప్రాంతాల్లో వినియోగదారుల వ్యయం గణనీయంగా ప్రభావితమైంది. ఆహార ద్రవ్యోల్బణం అనుకున్నదానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఇది వినియోగదారుల వ్యయంపై ప్రభావం చూపింది. అదే సమయంలో ఈ త్రైమాసికంలో మార్కెట్ వాల్యూమ్ వృద్ధి మందగించింది. ఇటీవలి త్రైమాసికాల్లో పట్టణ వృద్ధి ప్రభావితమైంది. గ్రామీణ వృద్ధి నెమ్మదిగా కొనసాగుతోంది.

## మారుతీ సుజుకిని ఊరిస్తున్న 'లక్షలాది పెళ్లిళ్లు'..




దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి అక్టోబర్‌లో నెలలో 2,02,402 యూనిట్ల రికార్డు రిటైల్ అమ్మకాలను సాధించింది. ఇక నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో వివాహాలు జరగనుండటంతో ఈ వృద్ధి మరింత పెరగడం ఖాయంగా ఆ కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. మ్యారేజ్ సీజన్ విక్రయాల జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4-5% వృద్ధిని ఆ సంస్థ అంచనా వేస్తోంది. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలను అక్టోబర్ మాసంలో నమోదు చేసింది. అక్టోబర్ 2020లో నెలకొల్పిన 191,476 యూనిట్ల మునుపటి రికార్డును అధిగమించింది. ఇక గత ఏడాది ఇదే నెలలో ఆటో మేజర్ సంస్థ మొత్తం 1,99,217 యూనిట్లను విక్రయించినట్లు మారుతీ సుజుకి ఇండియా (ఎంఎస్ఐ) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం నుంచి అక్టోబర్ మాసం వరకు కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. నవంబర్ మాసంలో లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి.. పెళ్లి సీజన్ కారణంగా తమ కార్ల విక్రయాలు కూడా భారీగా పెరిగే అవకాశమున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.అక్టోబర్ నెలలో పండుగ విక్రయాల సందర్భంగా కొనసాగిన అమ్మకాల జోరను నవంబర్‌లో పెళ్లిళ్ల సీజన్ వేళ మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్దంగా ఉందని.. కంపెనీ రిటైల్ అమ్మకాల పరంగా కూడా ఇది మాకు మంచి ట్రాక్షన్ ఇస్తుందని మేము చాలా ఆశాభావంతో ఉన్నామని మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్తో బెనర్జీ పిటిఐకి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4-5 శాతం వృద్ధి అంచనాతో మారుతి సుజుకి ఇండియా ట్రాక్‌లో కొనసాగుతుందని నమ్మకంగా ఉంది. దీపావళి ముగియడంతో ఇప్పుడు వ్యాపారులు, రీటైల్ సంస్థలు మ్యారేజ్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టిసారించాయి.

## అక్టోబర్‌లో గణనీయంగా పెరిగిన GST వసూళ్లు..




ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. అక్టోబర్ మాసంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు వార్షికంగా 8.9 శాతం పెరిగి..రూ.1.87 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే మాసం (2023 అక్టోబర్) లో జీఎస్టీ మొత్తం వసూళ్లు రూ. 1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత మాసం (సెప్టెంబర్ 2024)లో జీఎస్టీ వసూళ్లు 1.73 లక్షల కోట్లుగా నమోదయ్యింది. జీఎస్టీ వసూళ్లలో ఇది రెండో అత్యధిక రికార్డు కావడం విశేషం. ఇప్పటి వరకు అత్యధికంగా జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ 2024లో నమోదయ్యాయి. ఆ నెలలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయ్యింది.

గతేడాది( ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) వసూలు చేసిన రూ. 11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఇప్పటివరకు 2024లో, మొత్తం GST వసూళు 9.4 శాతం పెరిగి రూ. 12.74 లక్షల కోట్లకు చేరాయి. ఈ సంవత్సరం ఏప్రిల్లో గరిష్టంగా రూ.2.10 లక్షల కోట్లతో రికార్డు నమోదయింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, మొత్తం స్థూల GST వసూళ్లు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం పెరుగుదలతో రూ. 20.18 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

ఇక గత నెల జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.33,821 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.41,864 కోట్లు, ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్టీ రూ.99,111 కోట్లు, సెస్ రూ.12,550 కోట్లు వసూళ్లయ్యాయి.దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ వసూళ్లు 10.6 శాతం వృద్ధితో రూ.1.42 లక్షల కోట్లు, విదేశాల నుంచి వస్తువుల దిగుమతి ద్వారా రూ.45,096 కోట్లు వసూలయ్యాయి. 2023-24తో పోలిస్తే గత నెలలో రీఫండ్స్ 18.2 శాతం పెరిగి రూ.19,306 కోట్లకు చేరాయి. రీఫండ్స్ సర్దుబాట్లతో నికర జీఎస్టీ వసూళ్లు 8 శాతం వృద్ధితో రూ.1.68 లక్షల కోట్లకు చేరాయి. అక్టోబర్ 2024లో దిగుమతులపై పన్ను దాదాపు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లకు చేరుకుంది. పెరిగిన జీఎస్టీ వసూళ్లు దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని ప్రతిబింబిస్తుంది.



## మళ్లీ బంగారం ధరలు తగ్గాయోచ్..

బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. నవంబర్ నెల మొదటి రోజు నుంచి గోల్డ్ రేట్స్ తగ్గుతూ వస్తున్నాయి. గడిచిన నాలుగు రోజుల్లో 24 క్యారెట్ల బంగారంపై ఏకంగా రూ. 940 తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 860 తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయనిస్తున్నాయి. నెల మొదటి నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 3100 మేరకు వెండి ధరలు తగ్గాయి. సోమవారం దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,790 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,540గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,690 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390గా ఉంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పూణే, విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,690 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390గా కొనసాగుతోంది. వెండి ధరలు..నిన్నటితో పోలిస్తే సోమవారం వెండి ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. కిలో వెండి రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో కిలో వెండి రూ. 96,900 ఉండగా.. చెన్నై , హైదరాబాద్, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 1,05,900గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు సోమవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు.

## కుప్పకూలిన షేర్ మార్కెట్లు..

స్టాక్ మార్కెట్‌లో ఇప్పుడు దీపావళి ఉత్సాహం నిలిచిపోయింది. రెండ్రోజుల సెలవు తర్వాత వ్యాపార వారం నవంబర్ 4న క్షీణతతో ప్రారంభమైంది. ట్రేడింగ్ వారంలో మొదటి రోజు స్టాక్ మార్కెట్ స్వల్ప పతనంతో ప్రారంభమైనప్పటికీ, మార్కెట్ ప్రారంభమైన 15 నిమిషాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలలో భారీ పతనం జరిగింది. ఈ మార్కెట్ పతనంలో ఇన్వెస్టర్లు 15 నిమిషాల్లో రూ.6 లక్షల కోట్లు నష్టపోయారు. స్టాక్ మార్కెట్‌లోని ప్రధాన సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు పరాజయం పాలవడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దాదాపు అన్ని షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పతనం కాగా, నిఫ్టీ కూడా 330 పాయింట్లు పడిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో దీపావళి తర్వాత స్టాక్ మార్కెట్‌పై ఎవరి దృష్టి పడింది అనే ప్రశ్న తలెత్తుతోంది. స్టాక్ మార్కెట్ భారీగా పతనం కావడం.. నవంబర్ సిరీస్ ప్రారంభంతో ఐటీ షేర్లు భారీగా పతనం కావడం వెనుక అనేక కారణాలున్నప్పటికీ.. ఈరోజు మరింత బలహీనమైన ట్రేడింగ్ కనిపిస్తోంది. అయితే దీని వెనుక అతిపెద్ద కారణం అమెరికా ఎన్నికలు, యుఎస్ ఫెడ్ సమావేశం. ఈ వారంలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితం అమెరికానే కాదు ప్రపంచ మార్కెట్లపైనా ప్రభావం చూపనుంది. ఇది కాకుండా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం కూడా పెట్టుబడిదారులకు ముఖ్యమైనది. ప్రస్తుతం, బిఎస్ఇ సెన్సెక్స్‌కు పరిస్థితి చెడుగా కనిపిస్తోంది. 1040 పాయింట్లకు పైగా పతనంతో 78,683 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీలో 330 పాయింట్ల క్షీణత ఉంది, 328 పాయింట్లు పడిపోయి 23976 వద్ద ట్రేడవుతోంది. మార్కెట్ క్షీణత మధ్యలో అన్ని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.6.8 లక్షల కోట్లు తగ్గి రూ.441.3 లక్షల కోట్లకు చేరుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్,




ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, సన్ ఫార్మా సెన్సెక్స్‌లలో అతిపెద్ద క్షీణత కనిపించింది.

ఈ కంపెనీల కారణంగా మార్కెట్ 420 పాయింట్లు పడిపోయింది. అదే సమయంలో ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టాటా మోటార్స్ కూడా ఇండెక్స్‌ను దిగజార్చాయి. బీఎస్ఈ సెన్సెక్స్‌లోని టాప్ 30 స్టాక్స్‌లో 25 స్టాక్స్ భారీ క్షీణతతో ట్రేడవుతుండగా, కేవలం 4 స్టాక్స్ మాత్రమే పెరుగుదలను చూస్తున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అత్యధికంగా 2.39 శాతం పెరిగాయి. సన్ ఫార్మా షేర్లు అత్యధికంగా 3 శాతం పడిపోయాయి. దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా 2.64 శాతం పడిపోయాయి.

## 85 లక్షల మంది వాట్సప్ ఖాతాలను బ్యాన్ చేశారా..

సెప్టెంబర్‌లో 85 లక్షల మంది వాట్సప్ ఖాతాలపై ఆ సంస్థ నిషేదం విధించింది. అందులోనూ అందరూ భారతీయులు కావడం విశేషం. ఐటీ రూల్స్ 2021 రూల్స్ అతిక్రమించడం, వాట్సప్ ను దుర్వినియోగం చేయడంతో ఈ చర్యలు తీసుకుంది. మెటా ఆధ్వర్యంలోని ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ అంటే తెలియని వారు ఉండరు. చిన్న పిల్లలు సైతం వాట్సప్‌ను యూజ్ చేస్తున్నారు. అయితే, ఈ కాలంలో మంచి కోసం ఉపయోగించాల్సిన ప్రతి యాప్ లను కూడా కొందరు వ్యక్తులు మిస్ యూజ్ చేస్తున్నారు.



ఈ విషయంపై పోలీస్ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా.. కొందరు మాత్రం తమ దారి తమదేనంటూ వ్యవహరిస్తున్నారు. ఇక యాప్ లను మిస్ యూజ్ చేసుకునే ఛాన్స్ ఇవ్వకుండా ఆ సంస్థ సైతం కఠిన చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడింది.ఈ క్రమంలోనే సెప్టెంబర్ లో 85 లక్షల మంది భారతీయుల ఖాతాలపై నిషేదం విధించింది. ఐటీ రూల్స్ 2021 ప్రకారం వాట్సప్ ను దుర్వినియోగం చేసినందుకు, నిబంధనలను అతిక్రమించినందుకు ఈ చర్యలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఒక్క సెప్టెంబర్ లోనే ఏకంగా 85 లక్షల మంది ఖాతాలను బ్యాన్ చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. వీటిలో 16, 58,000 ఖాతాలపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా, ఐటీ నిబంధనలను ఉల్లించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ఎక్కువగా వాడుతున్న యాప్ వాట్సప్. దాదాపు 600 మిలియన్లకు పైగా యూజర్స్ ఉన్నారు. వాట్సప్ లో ఎక్కువగా మెసేజులు పెట్టడం, ఫొటోలు, వీడియోలు షేర్ చేయడం, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడటం, ఎదైనా ఇన్ ఫర్మేషన్‌ను సెకండ్స్ లో పంపించడానికి ఈ యాప్ ను యూజ్ చేస్తారు.


# జాతీయం – అంతర్జాతీయం

## నాన్న హంతకురాలితో ప్రియాంక ఆలింగనం



భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం దేశంలో ప్రధాన పోరాటమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కోపంతోనో ద్వేషంతోనో రాజ్యాంగం రాయలేదని, వినయం, ఆప్యాయతతో రాశారన్నారు. సోదరి ప్రియాంకకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వయనాడ్‌లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు. వయనాడ్‌లో జరుగుతున్న ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతోన్న పోరాటమన్నారు. "మా నాన్న (రాజీవ్ గాంధీ) హత్యకేసులో దోషిగా తేలిన వ్యక్తిని కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంకా గాంధీ. నళినిని కలిసిన తర్వాత నా దగ్గరకు వచ్చిన ప్రియాంక ఎంతో భావోద్వేగానికి గురయ్యింది. అంతేకాదు, ఆమెను చూస్తే బాధేసినట్లు చెప్పింది" అని రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ప్రియాంకను సోదరిగా పొందడం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్‌లో విజయం సాధిస్తే అత్యుత్తమ ఎంపీగాను ఉంటారని చెప్పారు. దేశంలో ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ద్వేషంతోనో, కోపంతోనే రాజ్యాంగాన్ని రాయలేదని.. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడి, ఏళ్లపాటు జైళ్లలో గడిపిన వారు వినయంతో, ప్రేమతో దీనిని రాశారన్నారు. అందుకే మనకు కావాల్సింది ద్వేషపూరిత రాజకీయాలు కాదని, ప్రేమ, ఆప్యాయతతో కూడిన రాజకీయాలు అవసరమన్నారు.

## బలగాల ఉపసంహరణలో భారత్ చైనా కొంత పురోగతి సాధించాయి



వాస్తవాధీనరేఖ వెంబడి బలగాల ఉపసంహరణలో భారత్, చైనాలు కొంత పురోగతి సాధించాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఇది స్వాగతించదగ్గ పరిణామం అని తెలిపారు.ఆదివారం ఆయన ఆస్ట్రేలియాలో ప్రవాస భారతీయుల సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "వివిధ కారణాలతో మా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మీకు తెలుసు. బలగాల ఉపసంహరణలో కొంత పురోగతి సాధించాం. 2020కు ముందు లేనిస్థాయిలో వాస్తవాధీనరేఖ వెంబడి భారీగా చైనా తన బలగాలను మోహరించింది.దానికి ప్రతిగా మేమూ మోహరించాం. ఈ సమయంలో ఇతర అంశాల్లోనూ మా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. బలగాల ఉపసంహరణ తర్వాత మా సంబంధాలు ఏ దిశలో వెళతాయో చూడాలి. ఉపసంహరణ స్వాగతించదగ్గ పరిణామం. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభంపైనా జైశంకర్ స్పందించారు. "ప్రస్తుత సమయంలో సంఘర్షణ విస్తరించకుండా ఉండేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ నేరుగా మాట్లాడుకోకపోవడం ఓ పెద్ద అంతరం. దీన్ని తగ్గించేంద%రి%కు వివిధ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందులో మేం కూడా ఉన్నాం" అని చెప్పారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై జైశంకర్ మాట్లాడుతూ.. ఇరు దేశాల నేతలతో ప్రధాని మోదీ వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని తెలిపారు.

## మహారాష్ట్ర ఎన్నికల వేళ..

### డీజీపీపై ఈసీ బదిలీ వేటు..!




ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డీజీపీపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని భాజపాకు చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఈసీకి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈమేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి. మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డీజీపీ రష్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని.. నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు చేరవేశారంటూ శివసేన (యూబీటీ) నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను 'భాజపా డీజీపీ'గా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పనిచేస్తున్నారని.. ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంవీఏలోని పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై ఈసీ స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు.

## అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్‌సి నేత అబ్దుల్ రహీమ్



శ్రీనగర్: నేషనల్ కాన్ఫరెన్స్ సీనియర్ నేత, చరార్–ఎ–షరీఫ్ నుండి ఏడుసార్లుఎమ్మెల్యేగా ఎన్నికైన అబ్దుల్ రహీమ్ రాథర్ సోమవారం జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ మొదటి స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవికి పోటీ చేయకూడదని ప్రతిపక్షాలు నిర్ణయించడంతో మూజువాణి ఓటుతో అబ్దుల్ రహీమ్ రాథర్ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ప్రొటెం స్పీకర్ ముబారక్ గుల్ ఎన్నికలు నిర్వహించారు.వ్యవసాయ మంత్రి జావేద్ అహ్మద్ దార్ స్పీకర్ పదవికి అబ్దుల్ రహీమ్‌ను ఎంపిక చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఎన్‌సి ఎమ్మెల్యే రాంబన్ అర్జున్ ఈ తీర్మానాన్ని బలపరిచారు. ఎన్నికల అనంతరం, శాసనసభ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, ప్రతిపక్ష బిజెపి నేత సునీల్ శర్మలు అబ్దుల్ రహీమ్ వెంట వెళ్లగా ఆయన స్పీకర్ కుర్చీని అధిరోహించారు. నేటి నుండి ఐదురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.అబ్దుల్ రహీమ్ గతంలో కూడా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో స్పీకర్ పదవిని చేపట్టారు. పిడిపి–కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వ హయాంలో 2002–2008 వరకు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా కూడా ఉన్నారు. 2018లో చివరిగా జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఆరేళ్లకు పైగా విరామం తర్వాత నేడు అసెంబ్లీ సమావేశమైంది.

## 1000 మంది అథ్లెట్లకు మెట్రోలో ఉచిత ప్రయాణం

కొచ్చి: రాష్ట్ర పాఠశాలల క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులు మెట్రోలో ఉచితంగా ప్రయాణించవచ్చు. 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రతిరోజూ 1000 మంది క్రీడాకారులకు ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించామని, క్రీడాకారులు మేళా నిర్వాహకులు అందించిన గుర్తింపు కార్డును చూపించి ప్రయాణించవచ్చని కలెక్టర్ ఎన్ ఎస్ కె ఉమేష్ తెలియజేశారు.ఒలింపిక్స్ తరహాలో నిర్వహించే తొలి రాష్ట్ర పాఠశాలల క్రీడోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం దీపశిఖరాలి వస్తారు. సాయంత్రం 4 గంటలకు రంగుల ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మార్చ్‌పాస్ట్‌లో 14 జిల్లాల నుంచి 3500 మంది చిన్నారులు పాల్గొని జాతర వైభవాన్ని చాటిచెప్పనున్నారు. 32 పాఠశాలలకు చెందిన 4000 మంది చిన్నారులు పాల్గొనే సాంస్కృతిక కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. విద్యాశాఖ మంత్రి వి శివన్‌కుట్టి ప్రారంభించనున్నారు. జాతర బ్రాండ్ అంబాసిడర్ పీఆర్ శ్రీజేష్ జ్యోతి ప్రజ్వలన చేయనున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి పి రాజీవ్ అధ్యక్షత వహిస్తారు. సాంస్కృతిక సదస్సును నటుడు మమ్ముట్టి ప్రారంభించనున్నారు. 11న ముగింపు సభను ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించనున్నారు. అత్యధిక పాయింట్లు సాధించిన జిల్లాకు ముఖ్యమంత్రి ఎవర్ రోలింగ్ ట్రోఫీ అందజేయనున్నారు.

## బస్సు లోయలోపడి 36 మంది మృతి

ఉత్తరాఖండ్ : ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలో పడటంతో కనీసం 36 మంది వరకు మంది మృతి చెందారని విపత్తు నిర్వహణా అధికారి మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంలో మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఓవర్‌లోడ్ కారణంగా బస్సు లోయలో పడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం %ౌ% బస్సు పౌరీ నుంచి రాంనగర్ వైపు వస్తుండగా అల్మోరాలోని మార్చులా సమీపంలో 200 మీ.లోతు ఉన్న లోయలో పడింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు.



## బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీ కొత్త నేత కెమీ బాడెనోచ్

లండన్: బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీ కొత్త నేతగా కెమీ బాడెనోచ్ ఎన్నికయ్యారు. జులైలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అధికార కన్సర్వేటివ్ పార్టీ చావు దెబ్బ తినడంతో రిషి సునాక్ స్థానంలో బాడెనోచ్ పార్టీ పగ్గాలు చేపట్టనున్నారు. . కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వ బాధ్యతలను నల్లజాతి మహిళ ఒకరు చేపట్టడం ఆ పార్టీ చరిత్రలో ఇదే మొదటిసారి. పార్టీ చీఫ్‌గా శనివారం ఎన్నికైన 44 ఏళ్ల బాడెనోచ్ ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. లెఫ్ట్ వైపు మొగ్గిన రాజకీయ కేంద్రాన్ని తిరిగి సాంప్రదాయక ఆలోచనలవైపు తీసుకొస్తానని అన్నారు. పార్టీ నాయకత్వానికి నెల రోజులుగా సాగిన పోటీలో చివరికి బాడెనోచ్‌యే గెలిచారు. పార్టీలో అమెకు అనుకూలంగా 53, 806 మంది సభ్యులు ఓటు చేయగా, సమీప ప్రత్యర్థి మాజీ ఇమిగ్రేషన్ మంత్రి రాబర్ట్ జెన్రిక్‌కు 41, 388 ఓట్లు వచ్చాయి. 650 సీట్లు ఉన్న బ్రిటన్ పార్లమెంటు దిగువ సభకు జులైలో జరిగిన ఎన్నికల్లో కన్సర్వేటివ్స్ బలం 365 సీట్ల నుంచి 121కి పడిపోయింది.

## ఆలయానికి వచ్చిన వారిపై ఖలిస్తాన్ వేర్పాటువాదుల దాడి

ఒట్టావా : కెనడా బ్రాప్టన్‌లోని హిందూ దేవాలయానికి వచ్చిన వారిపై ఖలిస్తాన్ వేర్పాటువాదులు దాడి చేశారు. దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో ఖలిస్తానీ జెండాను పట్టుకున్న వ్యక్తులు ఆలయానికి వచ్చిన వారిపై దాడి చేయడం చూడవచ్చు. ఈ ఘటనను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఖండించారు. బ్రాంప్టన్‌లోని హిందూ సభ ఆలయం వద్ద ఈరోజు హింసాకాండ ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రతి కెనడియన్‌కు తమ విశ్వాసాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కు ఉందని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు. భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో ఇలాంటి దాడి జరగడం గమనార్హం. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని కెనడా ఆరోపించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవాలని హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని కెనడా తీవ్ర ఆరోపణ చేసింది. గత ఏడాది జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలో ఖలిస్తాన్ నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారతీయ ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన నేపథ్యంలో ఇది జరిగింది. ఈ ఆరోపణలపై భారత్ స్పందించింది.

## క్రీస్తుపూర్వం నుంచే చైనాలో రామాయణం



క్రీస్తు పూర్వం నుంచే చైనీయులకు రామాయణంతో, అందులోని పాత్రలతో, వాటి మహత్తర సందేశంతో అనుబంధం ఉందని చైనా ప్రొఫెసర్ జియాంగ్ జింగ్‌క్యూ అన్నారు. ఈయన చైనాలోని సింఘువా యూనివర్సిటీకి చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ ఏరియా స్టడీస్' విభాగం డీన్‌గా వ్యవహరిస్తున్నారు. "క్రీస్తు పూర్వం 206 సంవత్సరం నుంచి క్రీస్తు శకం 220 వరకు చైనాను హాన్ వంశీయుల పాలించారు. ఆ కాలంలో కన్ఫ్యూషియనిజం అనే మతాన్ని చైనీయులు అనుసరించేవారు. అయితే బౌద్ధ మత ప్రచారం సైతం ముమ్మరంగానే జరిగేది. ఆనాడు ప్రచారం జరిగిన బౌద్ధ సాహిత్యంలోని కథల్లో దశరథ, హనుమ అనే పేర్లు కలిగిన పాత్రలు కూడా ఉండేవి" అని జియాంగ్ జింగ్‌క్యూ చెప్పారు. చైనాలోని బీజింగ్‌లో ఉన్న భారత ఎంబసీ 'రామాయణ – ఎ టైమ్‌లెస్ గైడ్' పేరుతో నిర్వహించిన సింపోజియంలో ఆయన ప్రసంగించారు. "చైనాలో ప్రచారం చేసిన ఒక బౌద్ధ కథ ప్రకారం.. వానర రాజు హనుమంతుడు బుద్ధుడి బోధనలను అనుసరించేవాడు. చాలా చైనా సాహిత్య పుస్తకాల్లో ప్రస్తావించిన సన్ వూకాంగ్ పాత్ర హనుమంతుడిదే అయి ఉండొచ్చు. ఆ పాత్ర శైలి, అభిరుచి అన్నీ హనుమంతుడి తరహాలోనే ఉంటాయి'' అని జియాంగ్ వివరించారు. రామాయణాన్ని సంస్కృతం నుంచి చైనీస్ భాషలోకి జి షియాన్‌లిన్ 1980లో అనువదించారని తెలిపారు.

చైనాకు చెందిన టుబో సామ్రాజ్య పాలనా కాలంలో టిబెట్ ప్రజలకు తొలిసారిగా రామాయణ కావ్యం అందిందన్నారు. చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.


## గాజా యుద్ధాన్ని ముగిస్తా హారిస్ తుది ప్రసంగం..!



తనను వ్యతిరేకించేవారిని శత్రువుగా చూడనని అమెరికా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిన్ అన్నారు. ఆదివారం ఆమె మిషిగాన్‌లోని ఈస్ట్‌లాన్సింగ్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు." తోటి అమెరికన్లను శత్రువులుగా చూడనటువంటి నూతన స్థితి ప్రారంభానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎవరిని పడదోయాలో తెలిసిన వ్యక్తిగా కాకుండా.. ఎవరిని పైకి తీసుకురావాలో తెలిసిన వ్యక్తిని అధ్యక్షుడిగా చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. పదేళ్లుగా విచ్ఛిన్న రాజకీయాల పేజీని తిప్పేయండి. నన్ను విభేదించేవారిని శత్రువుగా చూడను. వాస్తవానికి.. నేను వారికి కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తాను. బలమైన నాయకులు అదే చేస్తారు. ఈ రెండ్రోజుల్లో మన జీవితంలో ఎంతో కీలకమైన ఎన్నికలు జరుగుతున్నాయి." అని పేర్కొన్నారు. తాను అధ్యక్షురాలు అయితే గాజాలో యుద్ధాన్ని ముగించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హారిస్ ప్రకటించారు. అదే సమయంలో ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. గతంలో డెమోక్రటిక్ పార్టీ ప్రచార సమయంలో పాలస్తీనా మద్దతుదారుల నుంచి ఇక్కడ తీవ్ర వ్యతిరేకత రావడంతో హారిస్ ఈసారి వారిని బుజ్జగించేందుకు యత్నించారు. ''గాజాలో ఈ ఏడాది అత్యంత కఠిన పరిస్థితులు నెలకొన్నాయి. నేను అధ్యక్షురాలిని అయితే యుద్ధాన్ని ముగించడానికి అవసరమైన ప్రతీది చేస్తాను. అదే సమయంలో బందీలను క్షేమంగా ఇళ్లకు చేరుస్తాను. ఇజ్రాయెల్–లెబనాన్‌ల మధ్య దౌత్య పరిష్కారం కోసం పనిచేస్తాను" అని పేర్కొన్నారు.

## గాజా కీలక దస్త్రాలు లీక్..

### ఇజ్రాయెల్ రాజకీయాలను కుదిపేస్తోన్న వ్యవహారం



హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌లను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వాన్ని.. గాజా కీలక దస్త్రాల లీకేజీ వ్యవహారం కుదిపేస్తోంది. ప్రధాని సన్నిహితులే ఈ రహస్య సమాచారం లీక్ చేశారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దేశ భద్రతాపరమైన అత్యంత రహస్య సమాచారాన్ని పీఎంఓలో పనిచేస్తోన్న అధికారిక ప్రతినిధి ఎలిఫెల్డ్‌స్టెయిన్ చేరవేశారని పేర్కొన్నాయి. భద్రతా సంస్థల్లో పనిచేస్తోన్న మరో ముగ్గురికి కూడా దీనితో సంబంధం ఉందని అనుమానిస్తున్నారు. అయితే వారి పేర్లు మాత్రం వెల్లడించలేదు. బందీలను విడిపించే ప్రక్రియకు దీనివల్ల తీవ్ర ఆటంకం కలిగిఉండొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంతో బందీల కుటుంబాలు నెతన్యాహు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. నెతన్యాహు మాత్రం తమ కార్యాలయంలో ఎలాంటి తప్పు జరగలేదని చెప్తున్నారు. మీడియాలో వచ్చిన వార్తల వల్లే ఈ లీకేజీ గురించి తనకు తెలిసిందని వెల్లడించారు. సెప్టెంబర్‌లో హమాస్ చెరలోని ఆరుగురు బందీల మృతదేహాలను దక్షిణ గాజాలోని రఫాలో గుర్తించిన విషయం తెలిసిందే. బందీల మృతి వార్త.. ఇజ్రాయెల్‌లో అలజడి రేపింది. ప్రధాని నెతన్యాహుపై విపక్షాలు, బందీల కుటుంబాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడానికి నెతన్యాహుయే కారణమని ఆరోపించాయి. ఆ తర్వాత కొద్దిరోజులకే ఆ కీలకపత్రాల సమాచారం యూరోపియన్ మీడియా సంస్థలో ప్రచురితమైంది. అందులో హమాస్ చర్చల వ్యూహాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం మధ్యవర్తులు యూఎస్, ఖతర్, ఈజిప్టు చర్చల్లో తలమునకలై ఉన్న సమయంలో అది వెలుగులోకి వచ్చింది.



# చక్కని ఆరోగ్యం



## హార్ట్ ఎటాక్ రావొద్దంటే రాత్రిళ్లు ఈ ఒక్కపని చేయండి..

ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర చాలా అవసరం. మంచి రాత్రి నిద్ర రోజంతా ఉల్లాసంగా ఉంచుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత నిద్ర కావాలి. మంచి రాత్రి నిద్ర హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం తక్కువ నిద్ర అధిక రక్తపోటు సమస్యను పెంచుతుందని తేలింది. ఇది క్రమంగా గుండెపై ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడమే అనారోగ్యానికి మూలకారణం. అంటే, మీ గుండె ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్నమాట. మంచి రాత్రి నిద్ర మీ ఆయుష్షును పెంచుతుందని, గుండె జబ్బులను నివారిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మన దేశంలో పురుషుల కంటే స్త్రీలు తక్కువ నిద్రపోతారు. రాత్రి ఆలస్యంగా నిద్రపోయి తెల్లవారుజామున నిద్రలేస్తుంటారు. ఇలా చేయడం వల్ల గుండె సమస్యలు మహిళల్లో అధికంగా తలెత్తుతున్నాయి. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల అధిక రక్తపోటు ముప్పు 7 శాతం పెరుగుతుంది. ఐదు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర 11 శాతం గుండె జబ్బుల ముప్పు పెరిగిందని ఈ అధ్యయనంలో తేలింది. ఏడెనిమిది గంటల నిద్ర ఆరోగ్యకరమైన గుండెకు మంచిదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ నిద్రలో తరచుగా మేల్కొలపడం అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. 16 అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. గత ఐదేళ్లలో ఆరు దేశాల నుంచి పది లక్షల మందికి పైగా ప్రజల నుంచి సేకరించిన డేటా ద్వారా ఈ అధ్యయనం చేశారు. తక్కువ నిద్రపోయే వారు అధిక రక్తపోటుతో బాధపడే అవకాశం ఉందని తేలింది. అలాగే మీరు ఎంత తక్కువ నిద్రపోతే, భవిష్యత్తులో అధిక రక్తపోటు వచ్చే అవకాశాలు అంత ఎక్కువగా ఉన్నాయని ఈ అధ్యయనం చెబుతోంది. కాబట్టి, ప్రతిరోజూ ఏడెనిమిది గంటల నిద్ర మీ గుండె ఆరోగ్యానికి మంచిది. అదేవిధంగా, మధుమేహం, ధూమపానం అధిక రక్తపోటు ప్రమాదాన్ని 20 శాతం పెంచుతాయి. రాత్రంతా హాయిగా నిద్రపోవాలంటే.. రాత్రిళ్లు మొబైల్, టీవీ చూసే అలవాటు మానుకోవాలి.

## అధిక బరువున్న వారికి క్యాన్సర్ ప్రమాదం ఎక్కువట!



ప్రస్తుత జీవనశైలి కారణంగా అనేక మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం, గతి తప్పిన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం వంటివి ఊబకాయానికి దారితీస్తాయి. ఇలా బరువు పెరగడం అనేక రకాల వ్యాధులను ఆహ్వానిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఊబకాయుల్లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది వయస్సు ద్వారా మాత్రమే కాకుండా, జీవనశైలి ద్వారా కూడా ప్రభావితమవుతుంది. ప్యాంక్రియాస్‌లో మొదలయ్యే క్యాన్సర్‌ను ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అంటారు. ఈ గ్రంథి శరీరంలోని ముఖ్యమైన భాగం. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంద.

శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఈ భాగంలో తలెత్తే క్యాన్సర్ చాలా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అన్ని సాధారణ క్యాన్సర్ల కంటే చాలా ప్రమాదకరం. బతికే ఛాన్స్ చాలా తక్కువ. ఊబకాయం ఈ క్యాన్సర్‌కు ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. అందులోనూ యువత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

ఊబకాయం 50 ఏళ్లలోపు వారిలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని 20 శాతం పెంచుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఒహియో స్టేట్ యూనివర్శిటీ వెక్నర్ మెడికల్ సెంటర్ పరిశోధకుల ప్రకారం.. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ గురించి జనాలకు పెద్దగా తెలియదు. అలాగే చాలా మంది ఈ వ్యాధి వృద్ధులకు మాత్రమే వస్తుందని అనుకుంటారు. కానీ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ సంభవం ప్రతి సంవత్సరం 1 శాతం పెరుగుతోంది. 40 ఏళ్లలోపు వారిలో కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయని అధ్యయనం వెల్లడించింది.

ఈ ఏడాది అక్టోబర్ 4 నుంచి 7 వరకు అమెరికాలో 1004 మందిని పరిశోధకులు సర్వే చేశారు. ఇందులో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాద కారకాలపై ప్రశ్నలు అడిగారు. 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పెద్దలలో సగం కంటే ఎక్కువ మంది (53 శాతం) వ్యాధి ప్రారంభ లక్షణాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ అధ్యయనం ప్రకారం, వృద్ధులలో మూడింట ఒక వంతు (33 శాతం) ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. దీన్ని తగ్గించుకోవడానికి మొదటి అడుగు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం. ఎందుకంటే ఊబకాయం ఈ క్యాన్సర్ ప్రమాదాన్ని 20 శాతం పెంచుతుంది.

అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం.. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌లలో 10 శాతం మాత్రమే జన్యుపరమైన ప్రమాదంతో ముడిపడి ఉన్నాయి. అయితే జీవనశైలిని వీలైనంతగా త్వరగా మెరుగుపరచుకుంటే ఈ ప్రమదం నుంచి త్వరగా బయటపడతారు. బరువు తగ్గడం చాలా మందికి సాధ్యమే. ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర క్యాన్సర్లు, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుందని నిపుణులు అంటున్నారు.

## ఆయుష్షును అధికం చేసే ఆహారాలు



హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ వాల్టర్ విల్లెట్ అధ్యయనం ప్రకారం.. మాంసం తినడం రేడియేషన్ లాంటిదని, మాంసాహారుల కంటే శాఖాహారులు ఎనిమిదేళ్లు ఎక్కువ కాలం జీవిస్తారని తమ పరిశోధనలో తేలినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ఆహారంలో ఈ 6 రకాల కూరగాయలు తీసుకుంటే దీర్ఘాయువు మీ సొంతం అవుతుందని చెబుతున్నారు. వీటినే ఉత్తమమైన ఆహారంగా నిపుణులు సైతం చెబుతున్నారు. అవేంటంటే.. పాలకూర, క్యాబేజీ, టర్నిప్ ఆకుకూరలు (ఆకుపచ్చ కూరగాయలు), చార్డ్ (ఆకుపచ్చ కూరగాయలు), కొల్లార్డ్స్ (క్యాబేజీ లాంటి కూరగాయలు), దుంపలు. ఈ ఆకుకూరలు మధుమేహం, కొలెస్ట్రాల్ వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఇవి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వీటన్నింటిలో క్యాన్సర్ రాకుండా కాపాడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. పాలకూరలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె1, ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. ఇది కణాలను దెబ్బతీయకుండా కాపాడుతుంది. టర్నిప్ ఆకులలో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ ఉంటాయి. ఇది చర్మం, జుట్టును ఆరోగ్యవంతంగా ఉంచుతుంది. రక్తహీనత, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దుంపలు తినడం వల్ల నరాల్లో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తపోటును నియంత్రించే నైట్రేట్ ఇందులో ఉంటుంది. ఇది మీ స్టామినాను మెరుగుపరుస్తుంది. ఇవి మంచి జీర్ణక్రియకు ఉపయోగపడతాయి.

## గింజల్ని రెగ్యులర్‌గా తింటే ఇలాంటి భయంకరమైన సమస్యలు పరార్..!



గుండె సమస్యల నుంచి తప్పించుకునేందుకు గుమ్మడిగింజల్లోని మెగ్నీషియం హెల్ప్ చేస్తుంది. ఈ గింజలు రెగ్యులర్‌గా తింటే స్ట్రోక్, గుండె సమస్యలతో మరణాల ప్రమాదం తగ్గుతుంది. గుమ్మడిగింజల్లో పీచు, పిండి పదార్థాలు బాడీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తాయి. దీంతో పాటు రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి. దీనికోసం రెగ్యులర్‌గా గుమ్మడి గింజల్ని తీసుకోవడం మంచిదని గుర్తుపెట్టుకోండి. అంతేకాకుండా, నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి గుమ్మడిగింజలు చక్కని వరం. ఎందుకంటే, ఈ గింజల్లో ట్రిప్టోఫాన్, అమైనో యాసిడ్స్ మంచి నిద్రని అందిస్తాయి. వీటితో పాటు ఇందులోని కాపర్, జింక్, సెలీనియం నిద్ర నాణ్యతను పెంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల హాయిగా నిద్రపడుతుంది. ఈ గుమ్మడి గింజల్లో పుష్కలంగా మెగ్నీషియం ఉంటుంది. వీటిని తినడం వల్ల బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతోపాటు హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు సమస్యలున్నవారికి గుమ్మడిగింజలు హెల్దీ స్నాక్ అని చెప్పొచ్చు. వీటిని తినడం వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. బరువు తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుందని అందరికీ తెలిసిందే. దీనికోసం కూరగాయలు, ఆకుకూరలు తింటారు. అయితే, వాటిని తినలేని వారు ఈ చిన్ని గింజల్ని తీసుకోవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, కడుపు నిండుగా ఉండి త్వరగా బరువు తగ్గుతారు. గుమ్మడిగింజల్లో సహజంగానే జింక్, ఫాస్పరస్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఎముకల్ని బలంగా చేస్తాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల సంబంధిత సమస్యల్ని దూరం చేసుకోవడానికి గుమ్మడిగింజలు తీసుకోవడం మంచిది.

## మహిళల్లో పైల్స్ రావడానికి కారణాలు

హెమోరాయిడ్స్ లేదా పైల్స్.. పురుషులు, స్త్రీలు ఇద్దరిని ప్రభావితం చేస్తాయి. మలవిసర్జన తర్వాత టాయిలెట్ పేపర్‌పై లేదా టాయిలెట్ బౌల్‌లో కనిపించే ఎర్రటి రక్తం... తరచుగా అంతర్గత హెమోరాయిడ్లతో సంబంధం కలిగి ఉంటుంది. బాహ్య హెమోరాయిడ్లు ముఖ్యంగా కూర్చున్నప్పుడు నొప్పి, అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఆసన ప్రాంతంలో నిరంతర దురద కలిగించవచ్చు. పాయువు చుట్టూ వాపును కలిగిస్తాయి. అయితే



మహిళల్లో పైల్స్ రావడానికి కారణాలు భిన్నంగా ఉంటాయని చెప్తున్నారు నిపుణులు. గర్భం స్త్రీలలో హెమోరాయిడ్‌లను డెవలప్ చేస్తుంది. కెనడియన్ ఫ్యామిలీ ఫిజిషియన్ జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం...

దాదాపు 25 నుంచి 35 శాతం మంది గర్భిణీ స్త్రీలు హెమోరాయిడ్స్‌తో బాధపడుతున్నారు. గర్భధారణ సమయంలో పెరుగుతున్న గర్భాశయం పెల్విక్ సిరలపై ఒత్తిడిని కలిగిస్తుంది, శరీరపు దిగువ భాగం నుంచి రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. మల సిరలపై ఈ పెరిగిన ఒత్తిడి ముఖ్యంగా మూడవ త్రైమాసికంలో పైల్స్‌కు దారితీస్తుంది. ప్రసవ సమయంలో తీవ్రమైన ఒత్తిడి పురీషనాళ ప్రాంతంలో సిరలు ఉబ్బి, హెమోరాయిడ్స్‌కు దారితీస్తుంది. PLOS One లో ప్రచురించబడిన అధ్యయనంలో .. బిడ్డకు జన్మనిచ్చిన వారిలో 68.7 శాతం మందికి హెమోరాయిడ్లు ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు. యోని డెలివరీ సమయంలో నెట్టబడటం వల్ల చాలా మంది మహిళలు ప్రసవం తర్వాత హెమోరాయిడ్‌లను అనుభవిస్తారు. హార్మోన్ల హెచ్చుతగ్గులు స్త్రీ జీవితంలో వివిధ దశలలో సంభవించవచ్చు. ఈ హెచ్చుతగ్గులు గర్భధారణ సమయంలో మాత్రమే కాకుండా పీరియడ్స్ టైంలో కూడా జరుగుతాయి. ఇది జీర్ణవ్యవస్థలో మార్పులకు కారణం కావచ్చు. కొన్నిసార్లు మలబద్ధకానికి దారితీయవచ్చు. ఇది హెమోరాయిడ్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. వృద్ధాప్యం వచ్చేశాక స్త్రీలలో ముడతలు మాత్రమే మార్పు కాదు. పురీషనాళం,

పాయువులోని సిరలకు మద్దతు ఇచ్చే కణజాలాలు కూడా బలహీనపడతాయి, తద్వారా అవి హెమోరాయిడ్స్ లేదా పైల్స్‌కు గురయ్యే అవకాశం ఉంది. సైంటిఫిక్ రిపోర్ట్స్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. హెమోరాయిడ్స్ మహిళల్లో, వృద్ధులలో ఎక్కువగా కనిపిస్తాయి

## యూరిన్‌లో మార్పు వచ్చిందా? అయితే కాలేయ క్యాన్సర్ కావచ్చు..



లివర్‌కి ఎటాక్ అయ్యే ప్రమాదకర వ్యాధుల్లో క్యాన్సర్ ప్రధానమైనది. ఏ సమయంలో అయినా.. ఎప్పుడైనా కాలేయానికి క్యాన్సర్ వచ్చే ఛాన్సులు ఎక్కువగా ఉంటాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. లివర్‌ని ఆరోగ్యంగా ఉంచే ఆహారాలు తెలుసుకొని మరీ వాటిని తినడం చాలా అవసరం. అయితే ప్రస్తుత కాలంలో పలు దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా ఎటాక్ చేస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిల్లో క్యాన్సర్ ప్రధాన సమస్య. క్యాన్సర్ వచ్చేముందు కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తుంటాయి. ముందుగానే వాటిని పసిగడితే క్యాన్సర్ ప్రారంభ దశలో ఉన్నప్పుడే దానికి ఫులిస్టాప్ పెట్టి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మరి ఆ లక్షణాలు ఏంటి అనుకుంటున్నారా? శరీరంలో ముఖ్యమైన భాగాల్లో కాలేయం కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా లివర్ క్యాన్సర్ వస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్య వల్ల మరణాలు కూడా ఎక్కువగానే సంభవిస్తున్నాయి. కానీ లివర్‌కి క్యాన్సర్ ఎటాక్ అయ్యే ముందు ఖచ్చితంగా కొన్ని లక్షణాలు కనిపిస్తాయి అంటున్నారు నిపుణులు. లివర్ క్యాన్సర్ వస్తే ప్రారంభ లక్షణాల్లో కడుపులో నొప్పి ఎక్కువగా వస్తుంటుంది. కుడి వైపు ఎక్కువగా ఎప్పుడూ లేనంతగా అసౌకర్యంగా ఉంటుంది. ఈ ప్లేస్‌లో నొప్పిగా వస్తుంది. ఇలాంటి సమస్య ఉంటే అసలు అశ్రద్ద చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. లివర్ క్యాన్సర్ వచ్చే ముందు కామెర్లు వచ్చే అవకాశం కూడా ఎక్కువే ఉంటుంది. కళ్లు, చర్మం, గోర్ల రంగు పసుపు పచ్చ రంగులోకి మారుతుంటుంది. కాబట్టి కామెర్లు వచ్చినా కూడా ఏ మాత్రం ఆలస్యం చేయవద్దు. అంతేకాదు అకస్మాత్తుగా బరువు తగ్గడం కూడా లివర్ క్యాన్సర్‌కు కారణం అయ్యే అవకాశం ఉంది.

## ఈ గింజలతో ఆరోగ్యంగా బరువు తగ్గొచ్చు

స్లిమ్‌గా, ఫిట్‌గా ఉండాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటారు. కొంచెం లావుగా ఉన్నామని ఫీల్ అయ్యి.. బరువు తగ్గడానికి ప్లాన్ చేస్తుంటారు. ఈజీగా బరువు తగ్గాలని డైట్ ఫాలో కావడం, జిమ్‌కి వెళ్లడం, వాకింగ్, రన్నింగ్ వంటివి చేస్తారు. ఎన్ని నియమాలు పాటించిన కూడా కొందరు బరువు తగ్గరు. ఎందుకంటే ఈరోజుల్లో చాలా మంది ఫాస్ట్‌ఫుడ్స్ తినడం, పోషకాలు లేని పదార్థాలు తినడం వల్ల తొందరగా బరువు పెరుగుతున్నారు. బయట ఎక్కడ ఏం దొరికితే అదే తినడం వల్ల అనారోగ్యమైన కొవ్వులను శరీరంలో పెంచుకుంటున్నారు. దీనివల్ల ఊబకాయం, థైరాయిడ్ వంటి ప్రమాదకరమైన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ఇంట్లో వండిన ఫుడ్ నచ్చకపోవడం వల్ల కొందరు డైలీ బయట తినడానికే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. వర్క్ బిజీ, ఇంట్లో పనుల వల్ల బయట ఫుడ్ తింటున్నారు. తినాల్సిన బయట ఫుడ్ అంతా తినేస్తున్నారు. మళ్లీ బరువు పెరిగిన తర్వాత తగ్గడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే సులువుగా బరువు తగ్గాలంటే తిండి మానేయడం, జిమ్ వంటివి కాకుండా బార్లీ గింజలతో ఈజీగా బరువు తగ్గవచ్చు. వీటిని ఎలా ఉపయోగిస్తే బరువు తగ్గుతారో ఈ స్టోరీలో తెలుసుకుందాం. బార్లీ గింజల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఈజీగా బరువు తగ్గించేలా చేయడమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. బరువు తగ్గడానికి గోధుమ రొట్టె బదులు బార్లీతో చేసిన రొట్టే తీసుకోవడం ఉత్తమం. బార్లీ గింజలను పిండి చేసి చపాతీలు చేసుకుంటే స్ట్రాంగ్‌గా కూడా ఉంటారు. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం కడుపుని నిండుగా ఉంచుతాయి. దీంతో తొందరగా బరువు తగ్గుతారు. బార్లీతో చేసిన చపాతీలు తినలేమని అనుకుంటే.. దీంతో టీ కూడా చేసి తాగవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ టీని తాగితే ఈజీగా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి ప్రయోజనాలను చేకూరుస్తుంది. అయితే ఏవైనా వ్యాధులకు మందులు వాడుతున్నట్లయితే వైద్యుని సంప్రదించిన తర్వాత బార్లీ గింజలను తీసుకోవాలి. కొందరు బరువు తగ్గాలని రాగిజావ తాగుతుంటారు. దీనికి బదులు బార్లీ పిండితో చేసిన జావ తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఉదయం టిఫిన్‌గా దీన్ని తీసుకుంటే ఆరోగ్యంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఇందులో ఉండే పీచు పదార్థం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది.

# సినిమా



## కమల్ హాసన్‌కు రజనీ అభినందన

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. రాజా కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మించారు. ఈ నేపథ్యంలోనే అగ్రకథానాయకుడు రజనీకాంత్‌కోసం చిత్రబృందం స్పెషల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసింది. సినిమా చూసిన వెంటనే ఆయన కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. ప్రత్యేకంగా చిత్రబృందాన్ని కలిసి, టీమ్‌వర్క్‌ని ప్రశంసించారు. నటీనటుల యాక్టింగ్, సినిమా మేకింగ్ బాగుందని చెప్పారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని ఫొటోలను షేర్ చేసింది. 2014లో జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ మరణించిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో 'అమరన్' చిత్రాన్ని తెరకెక్కించారు. వరదరాజన్‌గా శివకార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్గీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు.

## ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్



'స్వామిరారా', 'కేశవ' తర్వాత హీరో నిఖిల్, డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. నిఖిల్ సరసన రుక్మిణీ వసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం నవంబరు 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రంపై తనకు నమ్మకముందన్నారు. తాజాగా ఈ చిత్రం ప్రీమియర్‌ను ప్రదర్శించగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. "స్వామిరారా'లో మిస్ అయిన ప్రేమికుడిని 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో చూస్తారు. ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారు. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. క్లైమాక్స్‌లో ట్విస్ట్‌ను ఎవరూ ఊహించలేరు. ఈ కంటెంట్‌పై పూర్తి నమ్మకంతో ఈ మాటలు చెబుతున్నా" అని నిఖిల్ ధీమా వ్యక్తంచేశారు. ఈవారం థియేటర్లలో చిన్న సినిమాల హవా.. మరి ఓటీటీలో? 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ను ఎప్పుడు తీశానో అని చాలామందికి సందేహం ఉందని నిఖిల్ అన్నారు. 'కార్తికేయ' సినిమా తర్వాత దీన్ని తెరకెక్కించాలని అనుకున్నట్లు చెప్పారు.. 'స్పై' కంటే ముందు రావాల్సిన సినిమా ఇదన్నారు. తాను ప్రస్తుతం చేస్తోన్న సినిమా మధ్యలో ఒక షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఇక ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ సినిమాలో మరో నాయికగా నభా నటేష్ కనిపించనున్నారు.

పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.



## రోబో రంగంలోకి దిగితే..?

పలు సూపర్ హిట్ సీరియల్స్, సినిమాల్లో నటించి పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియాలో ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధాన పాత్రలో 'శుక్ర', 'మాటరాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో అందరినీ ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్. వీరిద్దరి కాంబోలో 'కిల్లర్' అనే యాక్షన్ థ్రిల్లర్ మూవీ తెరకెక్కుతోంది. ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజరు కామత్, ఎ. పద్మనాభరెడ్డి కలయికలో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. ఈ చిత్రంలో పూర్వాజ్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆదివారం 'కిల్లర్' పార్ట్ 1: డ్రీమ్ గర్ల్ మూవీ నుంచి జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ తో పాటు మోషన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. చేతిలో గొడ్డలి పట్టుకున్న పవర్‌ఫుల్ మహిళా రోబోను పరిచయం చేశారు. ఆ రోబో జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్‌గా మారడం ఆసక్తికరంగా ఉంది. జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ లుక్‌లో ఆమె ఒక భుజానికి వెజిటేబుల్స్ బ్యాగ్, మరో చేతిలో గొడ్డలి పట్టుకుని ఉంది. అద్దంలో ఆమె రిఫ్లెక్షన్ పవర్ ఫుల్ ఉమెన్ రోబోను చూపిస్తోంది. మోషన్ పోస్టర్‌లో చూపించిన ఎలిమెంట్స్ అన్నీ ఈ మూవీపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి.



## ఘనంగా 'లక్కీ భాస్కర్' విజయోత్సవం

'నాగవంశీకి శుభాకాంక్షలు. ఒకప్పుడు నన్ను నేను, ఇప్పుడు వంశీలో వెతుక్కుంటున్నాను. 'లక్కీ భాస్కర్' సినిమా చూసిన తర్వాత నాకు దర్శకుడు వెంకీ అట్లూరిపై చాలా గౌరవం పెరిగింది. ప్రేమ కథలతో దర్శకుడిగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన తను 'సార్' సినిమా నుంచి రూట్ మార్చాడు. ఈ సినిమాలో తను రాసిన డైలాగ్‌లకు, క్యారెక్టర్లను హ్యాండిల్ చేసిన విధానానికి హ్యాట్సాఫ్' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు. దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొంది, విడుదలైన సినిమా 'లక్కీభాస్కర్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రానికి విశేష ఆదరణ లభిస్తోంది. రోజు రోజుకి వసూళ్లను పెంచుకుంటూ సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది. చిత్ర బృందంతో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకులు నాగ్ అశ్విన్, హను రాఘవపూడి తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'సినిమా బ్లాక్ బస్టర్ అని నాకు ఫస్ట్ మెసేజ్ చేసింది జి.వి.ప్రకాష్. వెంకీ–జి.వి ఇద్దరూ డైనమిక్ కాంబో. నిర్మాతలకు జి.వి.ప్రకాష్ లాంటి టెక్నీషియన్స్ కావాలి. ఎందుకంటే పాటలు గానీ, నేపథ్య సంగీతం గానీ ఆలస్యం చేయరు. తెలుగు ప్రేక్షకులు నన్ను ఎంతో ఆదరిస్తున్నారు. మీతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. నాగి, స్వప్న 'మహానటి' కోసం నన్ను సంప్రదించినప్పుడు నాకు తెలుగు రాదు అన్నాను.

## హిట్ కొట్టేశాం అంటున్నారు



హీరో కిరణ్ అబ్బవరం నటించిన లెటెస్ట్ మూవీ 'క'. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం సక్సెస్‌మీట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'నేనేనా ఇంత పెద్ద సూపర్ హిట్ సినిమా చేశాననిపిస్తోంది. ఇంకా నమ్మకం కుదరడం లేదు. అందుకే సక్సెస్ కిక్ రావడం లేదు. నా టీమ్ అందరికీ శుభాకాంక్షలు చెబుతున్నా' అని చెప్పారు. 'ఈ సినిమా నా దగ్గరకు తీసుకొచ్చినప్పుడు ఈ సినిమాతో ఏదో మ్యాజిక్ జరుగుతుంది. మనం ఇరవై కోట్లు కాదు వంద కోట్ల సినిమా కొడుతున్నాం అని హీరో కిరణ్ చెప్పాడు. అతని మాటలే నాలో ఎంతో నమ్మకాన్ని కలిగించాయి. ఆ నమ్మకం ఈ రోజు నిజమైంది' అని డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'ఘన విజయాన్ని అందించి ఈ దీపావళికి నాకు పెద్ద గిఫ్ట్ ఇచ్చారు. థియేటర్స్ పెంచాలనే డిమాండ్ పెరుగుతోంది. సినిమా పరిశ్రమ నుంచి కూడా చాలామంది అప్రిషియేట్ చేస్తున్నారు. హిట్ కొట్టాడు అనకుండా హిట్ కొట్టేశాం అంటున్నారు. ఇది తమ విజయంగా భావిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు.

## అందమైన గ్రామీణ నేపథ్య కథ

విప్లవ్ దర్శకత్వం వహిస్తూ, ప్రధాన పాత్ర పోషించిన సినిమా 'ఈసారైనా'. ఈ సినిమా ఈ నెల 8న విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా హీరో విప్లవ్ మాట్లాడుతూ, 'అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే కథ ఇది. ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ ఒక నిరుద్యోగ యువకుడు అతని ప్రేమను వెతుక్కునే దిశగా ఎలా సాగుతాడు అనేది ఈ సినిమా కథ. ఈ సినిమా మీ అందరి ముందుకు రావడానికి కారణం సంకీర్త్. మొదట్నుంచీ ఆయన మమ్మల్ని బాగా ఎంకరేజ్ చేసారు. ఈ సినిమాకి నేనే ప్రొడ్యూసర్‌ని. అన్నింటినీ కష్టమైనా మేనేజ్ చేశాను. టీజర్, సాంగ్స్ అన్నీ చూడండి. నచ్చితే, సినిమా చూడండి' అన్నారు. 'శిరీష క్యారెక్టర్ నాతో చేయించిన విప్లవ్‌కి కృతజ్ఞతలు. నా ఫస్ట్ సినిమాకి ఇలాంటి క్యారెక్టర్ రావడం సంతోషంగా ఉంది. ఇది సినిమా మాత్రం కాదు. ఒక ఎక్స్‌పీరియన్స్ అని చెప్పొచ్చు' అని హీరోయిన్ అశ్విని చెప్పారు. కో ప్రొడ్యూసర్ సంకీర్త్ మాట్లాడుతూ, 'నా దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అంటూ ఏమి ఉండదు. ఒక సినిమా మనతో పాటు ఇంటికి వచ్చిందంటే, అది అందరికీ నచ్చుతుంది. ఈ సినిమాలో కూడా అందరూ ఫీల్ గుడ్ ఎక్స్‌పీరియన్స్ పొందుతారు' అని తెలిపారు.

ప్రదీప్ రాపర్తి, మహబూబ్ బాషా, కార్తికేయ దేవ్, నీతు క్వీన్, సత్తన్న, అశోక్ మూలవిరాట్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: విప్లవ్, సహ నిర్మాత: సంకీర్త్ కొండా, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే–దర్శకత్వం: విప్లవ్, సంగీతం: తేజ్, డి ఓ పి: గిరి, ఎడిటింగ్: విప్లవ్, కళ: దండు సందీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: అభినరు కొండ, లైన్ ప్రొడ్యూసర్: పూర్ణిమ రెడ్డి.

# నేను హోమ్ మంత్రిని అయితే ఇలా ఉండదు

-మొదటిపేజీ తరువాయి

ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు.శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్నీ గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ తాను హోంమంత్రిని అయితే అనే ప్రస్తావన రావడం కలకలం రేపుతోంది. అదే సమయంలో హోంమంత్రి అనిత కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన తమది ప్రతీకార ప్రభుత్వం కాదని అలా అని చేతకాని ప్రభుత్వం కూడా కాదని చెప్పారు. గత ప్రభుత్వం తీరువల్లే ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. క్రైమ్ కూడా వారసత్వంగా వచ్చిందని అన్నారు. ఆ రోజున సీఎం సతీమణినే అసెంబ్లీలో దూషించారని గుర్తు చేశారు. తన ఇంట్లో వాళ్లను సైతం దూషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రోజు డీజీపీ కానీ ఇతర అధికారులు కూడా ఒక్కసారి మాట్లాడలేదన్నారు. తనను కూడా చంపేస్తామని బహిరంగంగా చెప్పారని వ్యాఖ్యానించారు. రక్షణ కలిగిన తననే హెచ్చరించినప్పుడు రోడ్డునపోయే వారి పరిస్థితి ఎలా ఉంటుందన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో పెట్టాలని పోలీసు అధికారులకు



చెబుతున్నామని అన్నారు. కానీ అధికారులకు ఆ అలవాటే పోయిందన్నారు. అరెస్ట్ చేయాలంటే కులం గురించి మాట్లాడుతున్నారని, ఐపీఎస్ లు కదా మీరు చదువుకుంది అన్నారు. మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేస్తే కులం ఎందుకు వస్తుందని అన్నారు. క్రిమినల్స్ ను కులం పేరుతో వెనకేసుకురావాలని చట్టాలు చెబుతున్నాయా? అని మండిపడ్డారు. నేరస్థులకు అసలు కులమే ఉండదని మండిపడ్డారు.అనిత హోంమంత్రిగా సమర్థంగా పని చేయడం లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏపీలో పలు చోట్ల అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి.

క్రిమినల్ కు కులం ఉండదు, క్రిమినల్ కు మతం ఉండదు... పోలీసు అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలి? ఒకడ్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందంటారు... కులం సమస్య ఎందుకు వస్తుంది? మూడేళ్ల ఆడబిడ్డను రేప్ చేస్తే కులాన్ని వెనుకేసుకొస్తారా మీరు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు ఐపీఎస్ చదివారు కదా... ఇండియన్ పీనల్ కోడ్ ఏం చెబుతోంది మీకు? క్రిమినల్స్ ను వెనకేసుకురమ్మని భారతీయ శిక్షా స్మృతి చెబుతోందా మీకు? పోలీసు అధికారులు మారాలి... ఇదే మీకు చివరి హెచ్చరిక!

పోలీసు అధికారులకు చెబుతున్నాను, డీజీపీ గారికి కూడా చెబుతున్నాను... ఇంటెలిజెన్స్ అధికారులకు, జిల్లా ఎస్పీలకు చెబుతున్నాను... జిల్లా కలెక్టర్లకు చెబుతున్నాను... అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా కీలకమైనది. హెూంశాఖ మంత్రి అనిత గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు రౌడీల్లా వ్యవహరిస్తుంటే మీరేం చేస్తున్నారు? ఆడబిడ్డలను అవమానిస్తుంటే మీరు చర్యలు తీసుకోరా? మీరు బాధ్యతగా వ్యవహరించండి... చట్టపరంగా బలంగా వ్యవహరించండి.

నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని... హెూంమంత్రిని కాను. పరిస్థితి చేయిదాటితే నేనే హెూంశాఖను తీసుకుంటాను... నేను హెూంశాఖను తీసుకుంటే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లా వ్యవహరిస్తాను. డిప్యూటీ సీఎం పదవి పోయినా ఫర్వాలేదు... ప్రజల కోసం పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.

ఇళ్లలోకి వచ్చి రేప్ లు చేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు... అది భావప్రకటనా స్వేచ్ఛ అని వైసీపీ నేతలు అంటున్నారు. తెగేదాకా లాగకండి... ఈ ప్రభుత్వానికి సహనం ఎంతుంటుందో, ఈ ప్రభుత్వానికి తెగింపు కూడా పదింతలు ఎక్కువ ఉంటుంది. అధికారంలో ఉన్నాం కాబట్టే సంయయనం పాటిస్తున్నాం... చేతకాక కాదు" అని పవన్ స్పష్టం చేశారు.

వీటిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారా లేదా అన్న అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పిఠాపురంలోనూ ఓ టీడీపీ నేత మహిళపై అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఆయనను అరెస్టు చేశారు. పవన్ కల్యాణ్ ఒక్క పిఠాపురం గురించి మాత్రమే కాకుండా.. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలపై స్పందించారని అంటున్నారు. అయితే అత్యాచార నిందితుల్లో అరెస్టులు ఆలస్యం అవుతున్న విషయాన్ని పవన్ ప్రస్తావించారని.. అంటున్నారు. ఏదో కేసు విషయంలో పవన్ కల్యాణ్‌కు కులం కారణంగా నిందితుల్ని అరెస్టు చేయలేదన్న సమాచారం అంది ఉంటుందని .. అదుకే ఆయన ఇలా స్పందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పవన్ స్పందనతో పోలీసులు అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

-మొదటిపేజీ తరువాయి

పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు,ఇతర రహదారులు,



హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబంధించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ధ చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29 న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను మరియు బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తామని వెల్లడించారు.

వారికి ఆ స్వేచ్ఛ ఉంది.. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి నారాయణ అలర్ట్!

నేను హెూం మంత్రిని అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి పోర్ట్‌పోలియాపై స్పందించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను అలర్ట్‌గా తీసుకోవాలని అప్రమత్తం చేశారు. సీఎం చంద్రబాబు అందర్నీ కో ఆర్డినేట్ చేయగలరని స్పష్టం చేశారు.

# ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా

-మొదటిపేజీ తరువాయి

సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్ లో గ్రేడ్ 3 కోచ్ ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహాలు ప్రతిపాదించారు.

పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా...దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి



సూచించారు. అలాగే ఒలంపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ ఫిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదే విధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడా పాఠశాల గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్ లో ఏపీ నుండి జట్లు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఏపీకి వరంగా సముద్ర తీరం, కొండలు, అడవులు ఉన్నాయని.. మౌంటెయిన్ బైకింగ్, వాటర్ స్పోర్ట్స్, నేచర్ ఫోటో గ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని...అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్ గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని...ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని...వారు ఒలంపిక్స్ లో కూడా సత్తా చాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు....స్వచ్ఛంధంగా ఆసక్తి చూపే వ్యక్తులు, సంస్థల ద్వారా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## వెంటిలేటర్‌పైన వైసీపీ

**కర్నూల్:** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంత్రులు, టీజీ భరత్, నిమ్మల రామానాయుడు ఇవాళ(సోమవారం) సందర్శించారు. ఉల్లి రైతులతో మాట్లాడి గిట్టుబాటు ధర సమస్యల గురించి మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఉల్లి రైతుకు ఒక్క రూపాయు కూడా నష్టం జరగకూడదని, వినియోగ దారుడుకి భారం కాకుండా మేలు జరిగేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.




ఈనామ్ పని చేయకపోతే వెంటనే ఆఫ్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో 52 వేల టన్నుల ఉల్లి వస్తే దానికి నాలుగు రేట్లు అధికంగా 2.5 లక్షల టన్నుల ఉల్లి అధికంగా వచ్చిందని తెలిపారు. గతంలో కంటే 4 రేట్లు దిగుబడి అధికంగా వచ్చినా, వైసీపీ పాలనలో ధరలకంటే కూటమి ప్రభుత్వంలో ఎక్కువ ధర రైతులు పొందారని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో హార్టికల్చర్ , డ్రిప్ ఇరిగేషన్ వంటివి అన్నింటినీ గాలికొదిలేశారని మండిపడ్డారు. రాయలసీమ బిడ్డ అని చెబుతూనే ఇరిగేషన్‌ను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. దళారులు సిండికేట్ అవ్వకుండా కోడుమూరులో కూడా ఉల్లిమార్కెట్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

### వెంటిలేటర్‌పైన వైసీపీ: నిమ్మల

కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానని.. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే స్వభావం రాయలసీమ వారిదని జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఇరిగేషన్ మినిస్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. వెనకబడిన కర్నూలు జిల్లాకు సేవలు అందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 93 శాతం స్ట్రైక్ రేటులో ఎలా గెలిచామో.. రాబోయే ఎన్నికల్లో కూడా అదే స్ట్రైక్ రేట్ రావాలన్నారు. వైసీపీ వెంటిలేటర్ పైన ఉందని.. అబద్దాల బ్రతుకే జగన్ జీవనమంటూ వ్యాఖ్యలు చేశారు. నాయకు మధ్య.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సోషల్ మీడియా పని చేస్తోందని మండిపడ్డారు. నీటి సంఘాల ఎన్నికల్లో మూడు దశల్లో ఉంటాయని... అన్నింటా గెలవాలన్నారు. సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీ ఎన్నికల్లో 6 వేల పదవులు భర్తీ అవుతాయని.. ఇప్పటి నుంచే నాయకులు సన్నధం కావాలని పిలుపునిచ్చారు. కో-ఆపరేటీ సంఘాలకు ఎన్నికలు వెళ్లాలని కూడా ఉందన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఇసుక వ్యాపారం చేయరాదని.. అమల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా లూటీ చేయడంతో గ్రీన్ ట్రిబ్యునల్ కేసుల వల్ల కొన్ని ఇబ్బందులు పడుతున్నామన్నారు. గోదావరి జిల్లాలో ఒక్కో రీచ్‌కు రూ.30 కోట్లు కట్టేలా గత ప్రభుత్వంలో చేసిందని.. ఆ డబ్బును కట్టలేక కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అక్రమ వ్యాపారం చేస్తే తన మన అన్న బేదం లేకుండా అందరిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారన్నారు. ' ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరం ఉంది. 8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. 2 లక్షల ఎకరాలకు నీళు అందడంలే. నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. అసంపూర్తిగా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు వైసీపీ చేసింది జీరో.. 2021లో టెండర్లలో పిలిచి మూడు రూపాయల పని చేయలేదు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. మన ప్రభుత్వం రాగానే రూ. 2500 కోట్లు మంజూరు చేసి.. తక్షణమే పనులు చేపట్టామన్నారు. వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్, హంద్రీ నీవా డిస్ట్రిబ్యూషన్, అలగనూరు, గాజులదిన్నె, గురురాఘవేంద్ర ప్రాజెక్టు.. వీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది" అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడితో పాటు కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ టెట్ ఫలితాల విడుదల..


ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం




కారణంగా నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 ( 50.79 శాతం) మంది అర్హత సాధించినట్టు తెలిపారు. ఫలితాలను (%ఫ్ట్జూం://ఎంవ.ఖజూ.ర్రశీజ.ఱఅ%) ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి నిమ్మల వల్లే అది సాధ్యం

**కర్నూలు, నవంబర్ 4:** వైసీపీ ప్రభుత్వం ఉండి ఉంటే బుడమేరు గండ్లు పూడ్చడం అంతా ఆశామాషి కాదని.. మంత్రి నిమ్మల రామానాయుడు వల్లే సాధ్యమైందని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని మౌర్య హెూటల్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన ఎన్డీఏ కూటమి పక్షాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి



చంద్రబాబు పొలిటికల్ గవర్నేన్స్ అన్నారని.. ఏ పని ఉన్నా పక్కాగా చేయాలని అన్నారన్నారు. ఎన్నికల్లో జనసేన, బీజేపీ కూడా బాగా పని చేశాయని చెప్పుకొచ్చారు. తమతో పని చేయించుకునే హక్కు కూటమి శ్రేణులకు ఉందని.. కార్యకర్తలు వెంటపడి మరీ పని చేయించుకోవాలన్నారు. జిల్లా నుంచి 2.50 లక్షల మంది వలసలు వెళ్తున్నారన్నారు. వచ్చిన ప్రతి పారిశ్రామిక వేత్తను కర్నూలులో పరిశ్రమలు పెట్టమని అడుగుతున్నామన్నారు. 20 ఏళు టీడీపీ కూటమి ప్రభుత్వం ఉండాలని ఆకాంక్షించారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. " మన ఓటమి కోసం పని చేసిన వాళ్లను జనసేన, బీజేపీ పార్టీల్లో సెల్టర్ కోసం వెళ్తున్నారు.. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి" అని మంత్రి టీజీ భరత్ సూచించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.